మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 11.05.2026 | సంపుటి : 01 | సంచిక : 125 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 11.05.2026 | Volume : 01 | Issue :125 | Pages : 12 | Cost : 2/- |










# విజయ్ అను నేను..

## - తమిళనాడు సిఎంగా ప్రమాణ స్వీకారం

● తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం ● రాహుల్ గాంధీ, పలువురు ప్రముఖులు హాజరు ● ఉచిత విద్యుత్‌కు తొలి సంతకం

**చెన్నై,మే 10:** తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా తమిళ వ్రెటి కజగం (టివికె) అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆదివారం ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. విజయ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. విజయ్ ప్రమాణస్వీకారాన్ని మొదలు పెట్టగానే ఆయన అభిమానులు, టివికె కార్యకర్తలు, మద్దతుదారులు ఒక్కసారిగా కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, విజయ్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. టివికె కార్యకర్తలు, విజయ్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి రావడంతో ఇండోర్ స్టేడియంలో పండుగ వాతావరణం కనిపించింది. **ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం** సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ మూడు ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేశారు. ఈ మేరకు ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. మిగతా2లో...

# పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించండి

## - ప్రధాని నరేంద్ర మోడీ



**హైదరాబాద్, మే 10:** హైదరాబాద్ పర్యటనలో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ దేశ ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఇంధన వినియోగం, విదేశీ మారక ద్రవ్యం ఆదా విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించండి అంటూ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో, దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా పెట్రోల్, డీజిల్‌ను పరిమితంగా వినియోగించాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సొంత వాహనాల కంటే వీలైనంత వరకు మెట్రో రైళ్లు, బస్సులు వంటి ప్రజారవాణా వ్యవస్థలను ఉపయోగించాలని సూచించారు. పర్యావరణ హితమైన, పొదుపైన ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలని కోరారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలన్నారు. ఆఫీసులకు వెళ్లడం తగ్గించి, వీలైనంత వరకు 'వర్క్‌ఫ్రమ్ హోమ్', 'ఆన్‌లైన్ మీటింగ్‌లు' నిర్వహించుకోవాలని సూచించారు. ఇది ఇంధన ఆదాకు ఎంతగానో మిగతా2లో...

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..





**హైదరాబాద్, మే 10:** ప్రధాని మోడీ ఎన్‌డిఎ మిత్రపక్షాలను మచ్చిక చేసుకుంటున్నారు. అందుకోసం ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు. అధికారిక పర్యటనల్లో కూడా సహజశైలికి భిన్నంగా వ్యవహరిస్తూ నేతల ఇళ్లకు వెళ్లి మరీ ప్రసన్నం చేసుకుంటున్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ... అధికారిక కార్యక్రమాల అనంతరం హైటెక్ సిటీ సమీపంలో తన కార్పొరేట్ మిత్రుడి ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా2లో...

# అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలి

## - సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 10:** తెలంగాణను నెంబరు వన్ చేయడమే తమ లక్ష్యమని.. తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.పీఎం మోడీ హైదరాబాద్ ఆదివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు ప్రధాని మోడీ.ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..

మిగతా2లో...

# రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం

● ఏపీ తీరంపై వాతావరణ మార్పులు... రెండు రోజుల్లో అల్పపీడనం
● నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం
● మన్నార్ గల్ఫ్ వద్ద కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
● ఆంధ్రప్రదేశ్ తీర ప్రాతం వరకు విస్తరించిన వాతావరణ ద్రోణి



**హైదరాబాద్, మే 10:** బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడటానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ అమరావతి వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. మన్నార్ గల్ఫ్, దానిని ఆనుకుని ఉన్న శ్రీలంక పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతోనే ఈ అల్పపీడనం ఏర్పడనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి స్థిరంగా కొనసాగుతోంది. ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మరోవైపు, మధ్య, ఎగువ స్థాయి పశ్చిమ గాలుల్లో కొనసాగుతున్న ద్రోణి కోస్తాంధ్రపై ప్రభావం చూపుతోంది. సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ద్రోణి... ఈశాన్య బీహార్ నుంచి జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లోని మధ్య భాగాల వరకు విస్తరించి ఉంది. ఈ రెండు వాతావరణ వ్యవస్థల ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.




# హార్ముజ్ ప్రతిపాదనపై అనిశ్చితి

- ఇరాన్ స్పందన కోసం అమెరికా నిరీక్షణ
- పశ్చిమ ఆసియా శాంతి చర్చలు ముమ్మరం
- అమెరికా, ఇరాన్ ఘర్షణ చాలా క్లిష్టమైనది
- అణ్వాయుధాల కోసం టెహ్రాన్ ప్రయత్నిస్తున్నట్టు ఆధారాలు లేవు: పుతిన్

# ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు

● పాఠశాల విద్యపై శాసనసభలో చర్చించాకే నిర్ణయం : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మే 10:** ఈ ఏడాది యథావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై ఆయన ఆదివారం సంబంధిత అధికారులతో సమీక్ష?ంచారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, విలీన ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకూడదని పాత పద్ధతిలో అడ్మిషన్లు చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈలో తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలనీ, ఫలితంగా మిగతా2లో...




# తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది: రాంచంద్రరావు

# విజయ్ అను నేను..

(మొదటి పేజీ తరువాయి)

యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్షణకు 'సింగప్పన్' ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్ ఫైళ్లపై కూడా విజయ్ సంతకాలు పెట్టారు. ఈ సందర్భంగా విజయ్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు. **గుర్తుంచుకోండి.. ఒక్క పైసా తినను** విజయ్ తన ప్రసంగంలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. తమిళనాడులో ప్రజాప్రభుత్వం వచ్చిందని చెప్పారు. సామాజిక, లౌకిక, న్యాయశకం మొదలైందని తెలిపారు. డైరెక్టర్ కుమారుడు నేడు సిఎం అయ్యాడనీ, తాను ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయికి వచ్చానని విజయ్ చెప్పారు. తనను ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారనీ, హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని విజయ్ ఈ సందర్భంగా కోరారు. "గుర్తుంచుకోండి.. విజయ్ ఒక్క పైసా కూడా ప్రభుత్వ సొమ్ము తినడు. నాకు ఆ అవసరం లేదు. నేను తప్పు చేయను. నా చుట్టూ ఉన్నవారిని చేయని వ్వను" అని అన్నారు. విద్యార్థుల కోసం విజయ్ మామ అన్నీ మంచి పనులే చేస్తాడని ఆయన హామీ ఇచ్చారు. ఒక్కటే పవర్ సెంటర్ అని, అది విజయ్ అని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. **ప్రధాని సహా పలువురు శుభాకాంక్షలు** తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టివికె అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్ కు ప్రధాని నరేంద్రమోడీసహా పలువురు నేతలు అభినందనలు తెలిపారు. విజయ్ పరిపాలన అద్భుతంగా సాగాలని, కేంద్ర ప్రబుత్వం తరపున పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు. **సిపిఎం అభినందనలు** సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆదివారం ఎక్స్ వేదికగా సిఎం విజయ్ కు అభినందనలు తెలిపారు. "తమిళనాడు ముఖ్యమ ంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమిళగ వెట్రి కజగం (టివికె) అధ్యక్షుడు తిరు సి. జోసెఫ్ విజయ్ కు అభినందనలు. లౌకికవాదం, ప్రజా సంక్షేమం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం సూత్రాలను నిలబెడుతుందని, తమిళనాడు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తూ.. మీకు, మీ ప్రభుత్వానికి శుభాకాంక్షలు " అని పేర్కొన్నారు. **ప్రారంభంలో 'తమిళ మాతృవందనం' సాంప్రదాయం కొనసాగుతుంది: మంత్రి ఆధవ్ అర్జున** తమిళనాడులో, 'తమిళ తాయ్ వాళ్తు'ను మూడవ గీతంగా ఆలపించడం టివికె నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాదని మంత్రి అధవ్ అర్జున్ పేర్కొన్నారు. ప్రారంభంలో తమిళ తాయ్ వాళ్తు పాడాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరామని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఒక కొత్త సర్క్యులర్ ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందని తమకు తెలియజేశారని తెలిపారు. అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ తాయ్ వాళ్తు' (తమిళ మాతృ వందనం), చివరలో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందని తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున ఆదివారం ఎక్స్ లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని మంత్రివర్గ ప్రమాణ స్వీకారంలో మొదట 'వందేమాతరం', ఆ తర్వాత జాతీయ గీతం, చివరగా 'తమిళ తాయ్ వాళ్తు' ఆలపించిన నేపథ్యంలో మంత్రి ఆధవ్ అర్జున ఈ ప్రకటన చేశారు. **టీవీకే మంత్రులు :** ఎన్. ఆనంద్ (టి. నగర్ నియోజకవర్గం) ఆధవ్ అర్జున (విల్లివాక్కం) కె.జి. అరుణ్‌రాజ్ (తిరుచెంగోడు) కె.ఎ. సెంగోట్టయన్ (గోబిచెట్టిపాళయం) పి. వెంకటరమణన్ (మైలాపూర్) సి.టి.ఆర్. నిర్మల్‌కుమార్ (తిరుప్పరంకుండ్రం) ఎ. రాజ్మోహన్ (ఎగ్మోర్) టి.కె. ప్రభు (కరైకుడి) ఎస్. కీర్తన (శివకాశి)

# ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

డ్రాపౌట్స్ గణనీయంగా తగ్గుతాయని తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. 'సీబీఎస్‌ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొందన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది పాత పద్దతిలోనే కొనసాగాలని సర్కార్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. విలీనంతో ముడిపడిన సాంకేతిక సమస్యలను అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలన్నారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా పాల్గొన్నారు.

# హార్ముజ్ ప్రతిపాదనపై అనిశ్చితి

**టెహ్రాన్, మే 10:** పశ్చిమ ఆసియాలో రెండు నెలలకు పైగా కొనసాగుతున్న సంఘర్షణను ముగించేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శనివారం హార్ముజ్ జలసంధి పరిసరాల్లో ఉద్రిక్తతలు స్వల్పంగా తగ్గిన సంకేతాలు కనిపించాయి. ఈ సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో అమెరికా ముందుకు తెచ్చిన కొత్త శాంతి ప్రతిపాదనపై ఇరాన్ స్పందన కోసం అంతర్జాతీయ సమాజం ఇప్పుడు నిశితంగా గమనిస్తోంది. వాషింగ్టన్ ప్రతిపాదనకు ఇరాన్ త్వరలోనే స్పందిస్తుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, టెహ్రాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. ఈలోగా, పశ్చిమ ఆసియాలో ప్రాంతీయ భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వంపై చర్చించేం దుకు రూబియో మయామిలో మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్ థానీతో సమావేశమయ్యారు. ఒక ముఖ్యమైన పరిణామంలో, ఖతార్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్తున్న ఒక ఎల్‌పిజి గ్యాస్ ట్యాంకర్ శనివారం హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించింది. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచి ఇలా జరగడం ఇదే మొదటిసారి. మధ్యవర్తిత్వ ప్రయత్నాల్లో పాలుపంచుకుంటున్న దేశాలతో విశ్వాసాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలో భాగంగానే ఇరాన్ ఈ ప్రయాణానికి అనుమతి ఇచ్చిందని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరియు ఇంధన మార్కెట్లపై దీని ప్రభావం పెరుగుతున్నందున, ఈ సంఘర్షణను ముగించాలని అన్ని పక్షాలపై ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతోంది. శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఈ ప్రాంతంలో చెదురుమదురు ఘర్షణలు జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఇరాన్ ఓడరేవులోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న రెండు నౌకలను అమెరికా యుద్ధ విమానాలు అడ్డగించి వెనక్కి పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, శుక్రవారం ఇరాన్ నుండి ప్రయోగించిన క్షిపణులు , డ్రోన్‌లను తాము అడ్డుకున్నామని, ఈ దాడిలో ముగ్గురు గాయపడ్డారని యూఏఈ పేర్కొంది.

**అమెరికా నౌకలపై క్షిపణులు గురిపెట్టాం దాడులు చేస్తే తీవ్ర ప్రతీకారం : ఐఆర్‌జీసీ వార్నింగ్**

ఇరాన్ చమురు ట్యాంకర్లు, వాణిజ్య నౌకలపై ఎలాంటి దాడి జరిగినా పశ్చిమాసియా అమెరికా స్థావరాలపై, శత్రు నౌకలపై భారీ ప్రతిదాడి ఉంటుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్ జీసీ) నావికాదళం హెచ్చరించింది. శుక్రవారం రెండు ఇరాన్ చమురుట్యాంకర్లపై అమెరికా దాడి చేసిన నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వ టీవీ ద్వారా నౌకాదళం ఈ హెచ్చరిక చేసింది. అయితే ఇరాన్ ఓడరేవుల వద్ద తాము విధించిన దిగ్బంధనాన్ని ఉల్లం ఘించేందుకు యత్నించిన రెండు ఇరాన్ ట్యాంకర్లను శుక్రవారం నిలిపివేసినట్టు అమెరికా సైన్యం తెలిపింది. దానికి కొన్నిగంటల ముందు మూడు యుద్ధనౌకలపై దాడులను తిప్పికొట్టామని పేర్కొంది. జలసంధిలోని ఇరాన్ సైనిక స్థావరాలపై దాడులు చేశామని అమెరికా సైన్యం వెల్లడించింది. యుద్ధం ముగించడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలపై ఇరాన్ స్పందన కోసం ట్రంప్ సర్కార్ ఎదురుచూస్తోంది. హార్ము జ్ జలసంధిని తెరవాలని టెహ్రాన్ అణు కార్యక్రమం నిలిపివేయాలనే అంశాలపై టెహ్రాన్‌కు అమెరికా కొన్ని ప్రతిపాదనలు చేసింది. వీటిపై ఇరాన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. మరోవైపు సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని ఇరాన్ ఉన్నతాధికారి చెప్పారు. యుద్ధం ప్రారంభంలో జరిగిన దాడుల్లో మొజ్తబా మోకాలు, వెన్నుకు గాయాలు అయ్యాయని అవి చాలావరకు నయమయ్యాయని తెలిపారు

# నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..
# వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్

**హైదరాబాద్, మే 10:**జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడి పెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను



ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'..'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు. 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారు. కేరళలోనూ బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. నిధులు ఇచ్చేది మనం.. అభివృద్ధి చేసేదీ మనమే' అని అన్నారు.

# పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మోడీ నొక్కి చెప్పారు. ప్రస్తుతం బంగారం ధరలు విపరీతంగా పెరిగాయని, దేశ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని కనీసం ఏడాది పాటు ప్రజలు బంగారం కొనడం ఆపివేయాలని కోరారు. గతంలో యుద్ధ సమయాల్లో దేశం కోసం ప్రజలు బంగారం దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే దేశంలో రాగి (జశీజూజూవతీ) కొరత తీవ్రంగా ఉందని, వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. క్లిష్ట పరిస్థితుల్లో మధ్యతరగతి ప్రజలు తమ ఖర్చులను నియంత్రించుకోవాలని ప్రధాని కోరారు. ఆడంబరాలు వద్దని, అనవసరమైన దుబారా ఖర్చులు, ఆడంబరాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు నివాసానికి వెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్‌ మోడీకి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను పలకరించి కుశల ప్రశ్నలు అడిగిన మోడీ చంద్రబాబుతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం ఇరువురు సుమారు గంటకుపైగా పలు అంశాలపై చర్చించుకున్నారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షాల సహకారం, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అనుసరించిన రాజకీయ వ్యూహాలను మోడీ చంద్రబాబు వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. తమిళనాడులో విజయ్ పార్టీకి వచ్చిన ప్రజాదరణపై కూడా చర్చ జరిగింది. ప్రధానంగా దక్షిణాదిలో ఎన్‌డిఎ బలం పెంచుకోవడంతోపాటు స్వతంత్రంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఏవిధంగా గాలం వేయాలనే దానిపై కూడా ఇరువురు సమాలోచనలు చేసినట్లు సమాచారం. తెలంగాణలో టిడిపి బలం గతంలో కంటే మెరుగుపడిందని, తెలంగాణలో బిజెపికి ప్రజాదారణ పెరుగుతోందని, ఇకపై తెలంగాణపై దృష్టి కేంద్రీకరిస్తామని, అందుకు సహకరించాలని చంద్రబాబుని మోడీ కోరినట్టు తెలిసింది. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని ప్రజాదరణ పొంది ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందంటూ మోడీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు, ప్రభుత్వ ప్రాధాన్యాలను మోడీకి వివరించారు. కీలక ప్రాజెక్టులపై మాట్లాడేందుకు త్వరలో ఢిల్లీ వస్తానని తెలిపారు. అంతకు ముందు జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఇంటికి మోడీ వెళ్లారు. ఆయనకు పవన్ కల్యాణ్, ఆయన కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన మోడీ.. పవన్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సైనస్ సమస్య కారణంగా మైకోసర్జరీ జరిగిందని, వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని పవన్ తెలిపారు. తమపై అభిమానంతో ఇంటికి వచ్చినందుకు మోడీకి పవన్ కల్యాణ్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మళ్లీ కలుద్దామని చెప్పిన మోడీ అక్కడ నుంచి చంద్రబాబు ఇంటికి వెళ్లారు. అనంతరం ప్రధాని అక్కడ నుంచి నేరుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు బయల్దేరి చేరుకున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలి: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రధాని మోడీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయడమే తన లక్ష్యమని అన్నారు. తెలంగాణ విజ్ఞప్తులను మోడీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

# తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది: రాంచంద్రరావు

**హైదరాబాద్, మే 10:**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం తెలంగాణలో రాజకీయ మార్పునకు నాంది పలుకుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. సభా ప్రాంగణంలో ఉన్న ప్రజలకంటే రెట్టింపు సంఖ్యలో ప్రజలు బయట ఉన్నారని, ఇది ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ప్రధానికి రాష్ట్ర ప్రజలు ఇచ్చిన అద్భుత స్వాగతానికి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలన నుంచి భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మకమైన సెప్టెంబర్ 17నే మోడీ జన్మదినం కూడా కావడం తెలంగాణ ప్రజలకు మరింత గొప్ప భావోద్వేగ అనుబంధాన్ని కలిగిస్తోందని రాంచంద్రరావు పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశ అభివృద్ధికి దోహదపడే రూ.9,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ దేశానికి అంకితం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ తెలంగాణ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం జాతిని విభజించే శక్తులపై పోరాటమని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు దేశాన్ని నక్సలిజం, లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం వంటి శక్తులు భయపెట్టాయని, కానీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం నక్సలైట్ ముక్త్ భారత్, లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం ముక్త్ భారత్ దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దీనికి పూర్తి ఘనత ప్రధాని మోడీకే చెందుతుందని అన్నారు. దక్షిణాది –ఉత్తరాది పేరుతో దేశాన్ని విభజించే రాజకీయ శక్తులతో పాటు కుటుంబ పాలన పేరుతో దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ వంటి పార్టీలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

# రేపు కెసిఆర్ అధ్యక్షతన కీలక సమావేశం

**హైదరాబాద్, మే 10:**బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఎర్రవెల్లి నివాసంలో కీలక సమావేశం జరగనున్నది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలిపక్షాల ఉప నాయకులు పాల్గొనే ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, పార్టీ ఇంఛార్జిల నియామకం సహా పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించనున్నారు.

# అవినీతి అక్రమాలకు తెలంగాణ అడ్డాగా మారింది: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 10:** కాంగ్రెస్, అంతకు ముందు పాలించిన బిఆర్ఎస్‌ల పాలనలో తెలంగాణ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. పరేడ్‌గ్రౌండ్ సభలో ఆయన ప్రసంగిస్తూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో ఎనిమిది లోక్‌సభ, రెండు ఎమ్మెల్సీలు గెలిచామని చెబుతూ రానున్న ఎన్నికల నాటికి బిజెపి జెండా తెలంగాణలో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, రెండున్నరేళ్ల రేవంత్ పాలనలో తెలంగాణ తల్లి విలవిల్లాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఏదైనా హామీ ఇస్తే అమలు చేసి చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ముస్లిం, ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడో చెప్పారని అన్నారు. కాంగ్రెస్‌లో అసలు హిందూయిజమే లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం పాత్ర ఎంతో ఉందన్న ఆయన హైస్పీడ్ రైళ్ల నుంచి ఎన్నో రంగాల్లో కేంద్రం లక్షల కోట్ల నిధులు ఇవ్వడం వల్ల అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఇంకా సన్నబియ్యం సరఫరాలో 80 శాతం కేంద్ర నిధులు ఉన్నాయని గుర్తు చేశారు.

# యువతకు అండగా కుంభం పౌండేషన్...

- చివరి రోజు జాబ్ మేళాకు ఊహించని అనూహ్య స్పందన.
- వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైన 1550 మంది అభ్యర్థులు.
- 480 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత.
- పత్రాలను అందజేసిన కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10**కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ న్యూ డైమెన్షన్ పాఠశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాబ్ మేళాకు యువత నుండి విశేష స్పందన లభించగా , మొత్తం 1550 మంది అభ్యర్థులు వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపి




కయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కుంభం ఫౌండేషన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆశించిన ఫలితాలను సాధించిందని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థుల్లో 480 మందికి ఉద్యోగ నియామక పత్రాలను కుంభం కీర్తి రెడ్డి తన సహస్థాలతో ఎంపికైన వారికి అందజేశారు. మిగతా అభ్యర్థులకు సంబంధిత హైదరాబాద్ కార్యాలయాల్లో నియామక పత్రాలు అంద జేయనున్నట్లు




నిర్వాహకులు వెల్లడించారు. అలాగే కొంతమంది అభ్యర్థులకు ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూలు కొనసాగు తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుంభం ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. యువత తమ ప్రతిభతో మంచి అవకాశాలు అంది పుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుంభం పౌండేషన్ వాలంటరీలు , ప్రజా ప్రతినిధులు నాయకులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి...

- నెడోక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10:**మే 11 నుండి 17 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా 'విద్యా వారోత్సవాలు' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుండి 17 వరకు జిల్లా వ్యాప్తంగా 'విద్యా వారోత్సవాలను' అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి , మౌళిక సదు పాయాల కల్పనలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి ఈ ఉత్సవాలు ఒక వేదికగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. రోజు వారీగా చేపట్టే కార్యక్రమాల వివరాలు: మే 11 సోమవారం జిల్లాలోని పాఠశాలల్లో పూర్తయిన సివిల్ పనుల ప్రారంభోత్సవం , మంజూరైన కొత్త పనులకు శంకుస్థాపనలు చేస్తారు. అలాగే సృజనాత్మక వేసవి శిబిరాలను జిల్లాలోని 17 పి ఎం శ్రీ పాఠశాలలలో ఘనంగా ప్రారంభిస్తారు. రాజపేట మండలంలోని పి ఎం శ్రీ ధష జెడ్పీహెచ్ఎస్ రాజపేట పాఠశాలలో అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టరు , జిల్లా విద్యాశాఖాధికారి సమక్షంలో నిర్వహించబడుతుంది. అలాగే జిల్లాలోని వివిధ మండలాల్లో టాయిలెట్లు , కిచెన్ షెడ్లు , నాబార్డ్ పనులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించబడనున్నాయి.
మే 12 మంగళవారం పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లి మెంటరీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం 'రెమెడియల్ క్యాంపుల' ప్రారంభోత్సవం. ఫెయిల్ అయిన విద్యార్థులందరూ సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించేలా అవగాహన కల్పిస్తారు. మే 13 బుధవారం నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్‌లు , మున్సిపల్ వార్డు సభ్యులతో వర్క్‌షాప్. ప్రభుత్వ విద్యా పథకాల్లో స్థానిక సంస్థల భాగస్వామ్యం , 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల' (ఎఎపిసి) పాత్రపై చర్చ ఉంటుంది. మే 14 గురువారం 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' ర్యాలీలు , తల్లిదండ్రుల సమావేశాలు మెగా పిటిఎం నిర్వహణ , ఉత్తమ హాజరు కనబరిచిన విద్యార్థులు , ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాల పంపిణీ , వంటల పోటీలు నిర్వహిస్తారు. మే 15 శుక్రవారం జిల్లా , మండల గ్రంథాలయాల్లో 'గ్రంథాలయ దినోత్సవం'. పుస్తక ప్రదర్శనలు , ఉత్తమ పాఠకులకు గుర్తింపు వంటి కార్యక్రమాలు చేపడతారు.మే 16 శనివారం 'కళా వైభవం' పేరుతో సాంస్కృతిక దినోత్సవం. కోలాటం , లంబాడీ నృత్యం , ఒగ్గు కథ వంటి జానపద కళల ప్రదర్శనలు , విద్యార్థుల చిత్రలేఖన ప్రదర్శనలు ఒక పిఎంశ్రీ పాఠశాల నందు ఉంటాయి. మే 17 ఆదివారం 'విద్యా విజయోత్సవం' – ముగింపు వేడుకలు. జిల్లా స్థాయి టాపర్లు (పదవ తరగతి , ఇంటర్మీడియట్ , క్రీడలు) 9 మందికి ఒక్కొక్కరికి రూ. 10,000 నగదు బహుమతి , ప్రశంసా పత్రాలతో సత్కారం ఉంటుంది. ఈ వారోత్సవాలను విజయ వంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు , అధికారులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా యంత్రాంగం కోరుకుంటుంది.

# యువతకు అండగా కుంభం పౌండేషన్...


- చివరి రోజు జాబ్ మేళాకు ఊహించని అనూహ్య స్పందన.
- 8 వేల మంది యువతీ యువకుల జాబ్ మేళాకు హాజరు.
- 5500 మంది నిరుద్యోగులు ఆన్లైన్ అప్లికేషన్లు పూర్తి.
- 4 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన.
- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.
- హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10**యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కుంభం ఫౌండేషన్ , 1 ఎం 1 బి సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ న్యూ డైమెన్షన్ స్కూల్ ప్రాంగణంలో చివరి రోజు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా విజయవంతంగా కొనసాగింది. గత రెండు రోజులుగా నిర్వ హించిన స్క్రీనింగ్ పరీక్షలు , టోకెన్ల కేటాయింపు కార్యక్రమం విజయ వంతంగా పూర్తికాగా , ఆదివారం రోజు ఇంటర్వ్యూ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య హాజరయ్యారు. గత రెండు రోజులుగా అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి టోకెన్ల కేటాయింపు ప్రక్రియను క్రమబద్ధంగా పూర్తి చేసినట్లు తెలిపారు. నేడు వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా , అర్హత సాధించిన వారికి నియామక పత్రాలను అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ధైర్యంగా ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదైనా సరే అనుభవాన్ని సంపాదించడం ఎంతో ముఖ్యమని , ప్రతి యువకుడు తన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని తెలిపారు. నైపుణ్యం మరియు అనుభవమే భవిష్యత్తులో మరింత ఉన్నత అవకాశాలకు దారి తీస్తాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కుంభం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. జాబ్ మేళా నిర్వహణలో విశేషంగా కృషి చేసిన కుంభం ఫౌండేషన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తి రెడ్డిని , వాలంటీర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యువత కోసం కుంభం ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు కలసి










మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుంభం ఫౌండేషన్ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా అభినందనీయమని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 200 కంపెనీలలో వేర్వేరు రాష్ట్రాలలో ఇతర జిల్లాలలో ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకర మని పేర్కొన్నారు. యువత లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ,ఈ జాబ్ మేళా అనేక కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పిస్తోందని కొనియాడారు. ఇప్పటివరకు ఈ జాబ్ మేళాకు ఇప్పటి వరకు సుమారు 8,000 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు , 5500 నిరుద్యోగులు ఆన్లైన్లో పూర్తి , సుమారు 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కలిగినట్లు వారు తెలిపారు. అలాగే భువనగిరిలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉద్యోగావకాశాలకు అవసరమైన శిక్షణ అందించే విధంగా స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఐబిఎం ప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా వారు సానుకూలంగా స్పందిచడం జరిగింది. స్థానిక యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐబిఎం అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న నోరి , డైరెక్టర్ అభిరామ్ , దీపిక వెంకటేష్ , భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతి నిధులు , పార్టీ నాయకులు , యువజన నాయకులు , మహిళా నాయకులు , అధికారులు , వాలంటీర్లు , ఉద్యోగార్థులు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

- తిండిలేక ప్రాణాలు కోల్పోయిన వైనం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ మే 10 (ప్రజావాణి):**మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మద్యానికి బానిసై, ఆహారం తీసుకోకుండా వరుసగా మద్యం సేవించడంతో అనారోగ్యం పాలై మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని జగదేవ్‌పేటలో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నర్సపురం గ్రామానికి చెందిన కొయ్యడ వెంకటేష్ (45) గత కొంతకాలంగా మద్యానికి తీవ్రంగా బానిసయ్యాడు. గత వారం రోజులుగా అతను కనీసం ఆహారం కూడా తీసుకోకుండా కేవలం మద్యం మాత్రమే సేవించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో శనివారం (మే 9) రాత్రి జగదేవ్‌పేట గ్రామంలోని తన బంధువు అమరగొని వెంకటేష్ నివాసానికి చేరుకున్నాడు. అక్కడ కూడా ఎటువంటి ఆహారం తీసుకోకుండానే మద్యం తాగి నిద్రపోయాడు. ఆదివారం ఉదయం ఎంత లేపినా పలకకపోవడంతో, వెంకటేష్ మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి తల్లి కొయ్యడ నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ పులిచర్ల ఉదయ్ కుమార్ కేసు నమోదు చేశారు. ఆహారం తీసుకోకుండా విపరీతంగా మద్యం తాగడం వల్లే అనారోగ్యంతో తన కుమారుడు మరణించాడని, అతని మృతిపై ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ కె పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి సందర్శించి వివరాలు సేకరించారు. పోలీసులు శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# 12 న టీజేఎస్ ప్లీనరీ కి లక్షలాది మంది తరలిరావాలి.

- టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి మే 10 ఆదివారం:**ప్రజాస్వామిక తెలంగాణ ను నిర్మించేందుకు ప్రతీ ఇంటి నుంచి కదలిరావాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ జన సమితి ప్లీనరీ ఈ నెల 12 న హైద్రాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగో ప్లీనరీ కి ప్రతీ ఇంటి నుంచి తెలంగాణ వాదులు రావాలని సూచించారు. ప్లీనరీ లో పార్టీ భవిష్యత్ కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ఉద్యమ ఆకాంక్షలను సాధించేందుకు మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రానున్న స్థానిక ఎన్నికల కు కార్యకర్తలను సమాయత్తం చేయనున్నట్లు తెలిపారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న పార్టీల వైఖరి పై నిర్ణయం తీసుకుంటామని పేర్కోన్నారు. ప్లీనరీ కి లక్షలాది మంది తెలంగాణ వాదులు హజరు కావాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు. భట్టు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లిఖార్జున స్వామి కల్యాణంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ మల్లిఖార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో ఐక్యతను , భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధి మరియు సంప్రదాయాల పరి రక్షణకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు , మహిళా నాయకులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమంతరావు దీక్షకి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మద్దతు...







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10:**దేశవ్యాప్త జనగణనలో బీసీలకు ప్రత్యేకంగా కులాలవారీ గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ , ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు అంబర్‌పేట లోని తన నివాసంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ మహత్తర ఉద్యమానికి హనుమంతరావుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మర్యాద పూర్వకంగా కలిసి , దీక్షలో పాల్గొని తన మద్దతును తెలియజేసారు. ఈ సందర్భంగా విప్ ఐలయ్య మాట్లాడుతూ దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ వర్గాలకు సామాజిక , ఆర్థిక, రాజకీయ న్యాయం జరగాలంటే బీసీ జనగణన అత్యవసరమని పేర్కొన్నారు. బీసీల అసలు జనాభా లెక్కలు వెలుగులోకి వస్తేనే వారికి రావాల్సిన హక్కులు , అవకాశాలు , సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. హనుమంత రావు చేస్తున్న ఈ గొప్ప ఉద్యమానికి బీసీ యావత్ సమాజం మద్దతు తెలియజేస్తుందని , హను మంతరావు వెంట మేమంతా ఉంటామని అన్నారు. బీసీ వర్గాల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని , బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జన గణన చేపట్టి వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# స్థానిక ప్రజాప్రతినిధి చొరవతో చెట్టు తొలగింపు



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్ మే 10:**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం టొంకిని గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా ఓ భారీ చెట్టు నేలకొరిగింది. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై చెట్టు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక ప్రజాప్రతినిధి రాందాస్ అతని సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో రహదారిపై పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. త్వరితంగా స్పందించి సమస్యను పరిష్కరించిన రాందాస్‌కు స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇష్టకామేశ్వరి చెంచు గిరిజన గూడెంలో మంచినీరు వేయించిన మార్కాపురం. డి ఎఫ్ ఓ అబ్దుల్ రహీం కు చెంచు గిరిజనులు ధన్యవాదాలు తెలియజేశారు





**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 10 (ప్రజావాణి):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం నియోజవర్గం పాలుట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇష్టకామేశ్వరి చెంచు గిరిజన గూడెంలో 43 కుటుంబాలు కొన్ని దేశాల కాలం నుండి అక్కడ నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా మంచినీటి సమస్య తలెత్తడంతో మార్కాపురం డి ఎఫ్ ఓ అబ్దుల్ రఫ్ రేంజర్ హరి సాయికుమార్ . ఆదేశాల మేరకు దాతలు సహకారంతో. స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ చైర్మన్. త్రిపర్నేటి అనూష. శ్రీనివాసులు కదా వారి ఆధ్వర్యంలో మంచినీటి బోరు వేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నక్కంటి గార్డు గురవయ్య కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన క్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం. టీడీపీ ప్రెసిడెంట్ కుడుముల చిన్నోడు. ఈ డి సి ప్రెసిడెంట్ పోతయ్య. చెవుల బసవయ్య చెవుల మల్లికార్జున చిగుర్ల వెంకటమ్మ చెవుల బయమ్మ కుడుముల పోతమ్మ. చెవుల నాగమయ్య స్వామి చెవుల బసవయ్య చెవుల చిన్న ఈ దయ చెవుల పెద్ద ఈదయ్య చెవుల పోతయ్య. చెవుల బయమ్మ. మల్లీ నాగయ్య మల్లీ లింగయ్య చెంచు గిరిజల్లు తదితరులు పాల్గొన్నారు

# పోలేని గూడెంలో ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు

- తల్లులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





**చిలుకూరు మే10(ప్రజావాణి):**చిలుకూరు మండలం పోలేనిగూడెంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కేక్ కట్ చేసి తల్లులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తల్లి ప్రేమకు సాటి లేదని, ప్రతి కుటుంబానికి తల్లే బలమని పేర్కొన్నారు. మహిళల త్యాగాలు, సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమం లో స్థానిక నాయకులు, మహిళలు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో పవర్ కష్టాలు: అల్లాడుతున్న జనం

- ఎండల తీవ్రతకు తోడైన కరెంటు కోతలు
- లో వోల్టేజీ సమస్యతో తిరుగని ఫ్యాన్లు, కూలర్లు




**చెన్నారావుపేట మే 10 (ప్రజావాణి)** మండలంలో ఎండల తీవ్రతకు తోడు అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటడంతో ఉక్కపోత భరించలేక చిన్నపిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. రాత్రి వేళల్లోనూ కరెంటు నిలిచిపోవడంతో జనం రోడ్లపైకి వచ్చి సేదతీరాల్సి వస్తోంది. మరోవైపు లో-వోల్టేజీ సమస్యతో ఫ్యాన్లు, కూలర్లు తిరగడం లేదు సరికదా.. టీవీలు, ఫ్రిజ్‌లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సమస్యతో నీటి మోటార్లు నడవక తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చెన్నారావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

- మాజీమండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి మే 10:** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న సోమలతండ గ్రామానికి చెందిన గుగులోతు గోరియా నాయక్ కుమార్తె నాగేశ్వరి లకుపతి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీమండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచ్ అంజయ్య పోతురాజు చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి గుగులోతురాంబాబు నాయక్ శంకర్ నాయక్ రవీందర్ గుగులోతు చెన్ను నాయక్ సైదా నాయక్ శంకర్ నాయక్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# గంజ్ మార్కెట్ టాయిలెట్ల పై నిర్లక్ష్యం...!

- ఒంటికి రెంటికి తాళం.. మున్సిపల్ అధికారుల మౌనం...!
- యార్డ్ కు వచ్చే రైతులకు 'బహిర్భూమే' శరణం ...!
- మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ల నిర్లక్ష్యానికి నిదర్శనం..!
- దేశానికి వెన్నుముక రైతు అలాంటి రైతన్నకు తప్పని తిప్పలు..!
- రైతులు గంజ్ మార్కెట్ యార్డుకు వచ్చే ప్రజల గోసలు పట్టవా..!
- ఎమ్మెల్యే అయ్యాగారు మా కోస చూడు అంటున్న రైతులు..!
- స్థానిక కౌన్సిలర్ మార్కెట్ కమిటీ చైర్మన్ల పై చర్యలు తీసు కోవాలంటున్న రైతులు ప్రజలు..!







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 10** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గల ఉజ్వల మరుగు దొడ్లు కేవలం కట్టడాలు కావు.....అవి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్షాలు... తలుపులు ఉంటే గడియలు ఉండవు గడియలు ఉంటే నీళ్లు ఉండవు అనే చందంగా మారింది. ఫోటోలు దిగడానికి బిల్లులు తీసుకోవడానికి పనికి వచ్చిన ఈ గోడలు ఉజ్వల శూన్య భారత్ గా దర్శన మిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి మార్కెట్ యార్డ్ లో వడ్లు , చింతపండు , పెసర్లు , కందులు , మెట్ట పంటల అమ్మకాల కొనుగోలు సీజన్ ప్రారంభమై సందడి మొదలైంది. జిల్లా నలు మూలల దూర ప్రాంతాల నుంచి రైతులు తమ కష్టార్జితాన్ని అమ్ముకోవడానికి మార్కేట్ కు వస్తున్నారు. కానీ ఇటు మున్సిపాలిటీ అధికారులు కానీ మార్కెట్ పాలకమండలి కానీ కనీస మౌలిక వసతులు కల్పించక పోగా ఇక్కడ వారికి కనీస మౌలిక సౌకర్యాలు కరువ వ్వడం రైతులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ నిధులతో జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలైన మార్కెట్ యార్డులు , బస్టాండ్ ఏరియాలో , బిజినెస్ సెంటర్లు , అధికంగా జనాభా ఉండే ప్రాంతాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'ఉజ్వల' మరుగుదొడ్లు పూర్తిగా మూతపడు తున్నాయి. రైతులు మరియు వ్యాపారాల లావాదేవీ లు కొనుగోలు అమ్మకాలకు మార్కెట్ యార్డ్ కు వచ్చే ప్రజలు రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పగలు , అన్నదాతలకు , అత్యవసర సమయాల్లో మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం శాపంగా మారింది. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ కట్టడాలు కేవలం నిరుపయోగంగా మిగిలి పోయాయి. మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లుగా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మార్కెట్ యార్డ్ లోపల మరియు బయట ఉన్న ఈ టాయిలెట్లకు తాళాలు వేసి ఉండటంతో , రైతులు బహిరంగ ప్రదేశాలనే ఆశ్రయిస్తున్నరనడానికి అతిశయోక్తి లేదు. మహిళా రైతులు పడుతున్న ఇబ్బందులు మరి వర్ణనాతీతం. "కొనుగోళ్లు జరిగే వరకు ఇక్కడే ఉండాలి , కానీ కనీసం మూత్ర విసర్జనకు కూడా చోటు లేకపోవడం దురదృష్టకరం" అని రైతులు వాపోతున్నారు. అధికారులు కళ్లు తెరిచి ఈ టాయిలెట్ల నిర్వహణను వెంటనే చేపట్టాలని కేవలం బోర్డులు పెట్టడమే కాదు , వాటిలో నీటి సౌకర్యం కల్పించి , తాళాలు తీయించి రైతులకు అందుబాటు లోకి తీసుకు రావాలని , స్థానిక కౌన్సిలర్ పై చట్టపైన చర్యలు తీసుకోవాలని , వెంటనే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్లు ఇట్టి టాయిలెట్ల పై సమగ్ర విచారణ జరపలని రైతులు ప్రధాన డిమాండ్ చేస్తున్నారు. పంట సీజన్లలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే రైతుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమయ్యే అవకాశం ఉంది. స్వచ్ఛ భారత్ లో భాగంగా భువనగిరి పట్టణాన్ని పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛభారత్ స్వచ్ఛ భువనగిరి లక్ష్యం కోసం ఇప్పటి కైనా మున్సిపల్ అధికారులు భువనగిరి మార్కెట్ యార్డు లోని ఉజ్వల టాయిలెట్స్ ను వినియోగంలోకి తీసుకు రావాలని రైతులు వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి భవిష్యత్తు కోసం 9 కొత్త గనులు

- వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమీక్షా సమావేశం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ముమ్మర ప్రయత్నాలు
- ఈ ఏడాది 3, వచ్చే ఏడాది మరో 2 కొత్త గనుల ప్రారంభానికి చర్యలు.!
- రాష్ట్ర ఇంధన అవసరాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొనసాగింపునకు నిర్ణయం.









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 10):** సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కొత్త గనుల ఏర్పాటుకు ముమ్మర సన్నాహాలు చేస్తోంది. బొగ్గు నిల్వలు అయిపోగా మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీ చేయడానికి, అక్కడ పనిచేసే కార్మికులకు ఉపాధిని కొనసాగించడానికి, పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడానికి కొత్త గనులను ప్రారంభించాలని, దీనికి సంబంధించిన సన్నాహాలు, అనుమతుల ప్రక్రియలు వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించింది. దీనిపై సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి సింగరేణి ప్రాంతంలో 9 ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళిక రూపొందించి, కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది. ఈ ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇప్పటికే రెండుసార్లు దేశ రాజధానికి వెళ్లి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొత్తగనులకు అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్ర ఇంధన అవసరాల రీత్యా కొత్త గనుల ఆవశ్యకత ఉందని వివరించారు. భట్టి విక్రమార్క మల్లు చొరవతో ఇప్పటికే 3 గనులకు అనుమతులు రాగా. వీటిలో ఒడిశాలోని నైనీ బ్లాకును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. దాదాపు దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో, ముఖ్యంగా భట్టి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క మల్లు చొరవతో గత ఏడాది కార్యరూపం దాల్చింది. అలాగే కొత్తగూడెంలో వీకే కోల్ మైన్ కూడా దాదాపు అన్ని అనుమతులను పూర్తి చేసుకుని బొగ్గు ఉత్పత్తికి సిద్ధమైంది.

**కొత్త ప్రాజెక్టులతో 20 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి**

2027-28 నాటికి సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా. ఏడాదికి 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుంది. అయితే కొత్తగా ప్రారంభించనున్న ఐదు ప్రాజెక్టుల వల్ల ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో సింగరేణి సంస్థ రూపొందించిన 9 కొత్త ప్రాజెక్టుల ద్వారా సింగరేణి సంస్థ మరో 20 సంవత్సరాలకు పైగా ఉత్పత్తి తగ్గకుండా రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే అవకాశం ఏర్పడుతుంది. సింగరేణి ప్రాంతంలో ఇప్పటికే బొగ్గు తవ్వకాలు పూర్తి చేసుకొని మూతబడిన భూగర్భ గనుల లోతుల్లో ఇంకా మిగిలి ఉన్న బొగ్గు ఖనిజాన్ని వెలికి తీయడానికి ఈ ప్రాజెక్టులను చేపట్టారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్న ఓపెన్ కాస్ట్ గనులకు కొనసాగింపుగా కూడా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి సంస్థ రూపకల్పన చేసిన కొత్త ప్రాజెక్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: కొత్తగూడెం ఏరియాలో బొగ్గు తవ్వకాలు పూర్తిచేసిన భూగర్భ గనుల నుండి 190 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు గల వీకే కోల్ మైన్ ప్రధానమైనదిగా పేర్కొనవచ్చు. ఈ గనికి సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని అనుమతులు రాగా ఓవర్ బర్డెన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది,త్వరలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నారు. మిగిలిన గనులు, వాటి నుండి తీయదగిన బొగ్గు నిల్వల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: జేకే ఓపెన్ కాస్ట్ గని (ఇల్లందు ఏరియా) -19.68 మిలియన్ టన్నులు.

రామగుండం ఓసీ-1 విస్తరణ ప్రాజెక్టు (రామగుండం-3 ఏరియా) 181.60 మిలియన్ టన్నులు. గోలేటి ఓపెన్ కాస్ట్ (బెల్లంపల్లి ఏరియా) -38.98 మిలియన్ టన్నులు.

ఎం.వి.కె ఓపెన్ కాస్ట్-30.34 మిలియన్ టన్నులు.

మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్ టెన్షన్ (మణుగూరు ఏరియా) - 40.45 మిలియన్ టన్నులు. ఆర్.కె.పి ఓసీపీ ఫేజ్-2 (మందమర్రి ఏరియా)- 34.42 మిలియన్ టన్నులు.

పీకే కోల్ మైన్, కొండాపూర్ (మణుగూరు ఏరియా) -62 మిలియన్ టన్నులు.

**నూతన గనులపై సీఎండీ ప్రత్యేక సమీక్ష**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణిలో కొత్త గనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా ఆయా శాఖ అధికారులతో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి శనివారం రేట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఏడాది 3 గనుల నుంచి ఉత్పత్తి సాధించాలని, దీని కోసం ఇంకా మిగిలి ఉన్న అనుమతులను వెంటనే పొందేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, అడ్వైజరు (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, కొత్తగూడెం జీఎం (పీపీ) జి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు-కూలీ సమస్యలపై రాజీ లేకుండా పోరాడుదాం

- వెలిదండ గ్రామంలో అఖిల భారత రైతు కూలీ
- సంఘం(AIKMS) గ్రామ మహాసభ జరిపి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.




**గరిడేపల్లి ప్రజావాణి మే 10**ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ రైతాంగం మరియు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు కూలీ సంఘం ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే రైతాంగం వ్యతిరేక విధానాలపై రైతులకు ఎరువులు, విత్తనాలు, సబ్సిడీపై సకాలంలో అందించాలని, పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఇలా ఎన్నో కార్యక్రమాల లో ఈ గ్రామం నుండి రైతు కూలీ సంఘం జెండా కింద నిర్వహించిన పోరాటాలలో ముందు బాగానే నిలబడ్డారని అన్నారు. ముఖ్యంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుని అందుకొని అమలు చేయడంలో కూడా ఈ గ్రామం నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు. నేడు రైతాంగానికి నష్టం కలిగించే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం, నూతన విత్తన బిల్లు, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్రం రాష్ట్రాలపై భారం వేసి తప్పుకునే పద్ధతుల పైన,కాంగ్రెస్ రైతు కూలీలకు ఇచ్చిన హామీల అమలుకోసం రైతులు, కూలీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అనంతరంఅఖిల భారత రైతు కూలీ సంఘం గ్రామ నూతన కార్యవర్గాన్ని 9 మందితో వేయడం జరిగింది. అధ్యక్షుడిగా చనగాని పెద్ద సాంబయ్య, కార్యదర్శిగా చింతమల్ల అంజయ్య, సభ్యులుగా గండు మల్లయ్య,వల్లపు దాసు లచ్చయ్య, చనగాని పర్వతాలు, అలవాల శ్రీను, గండు సైదులు, చామకూరి వెంకటయ్య, కారంగుల బ్రహ్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మా శెట్టి అంజయ్య, కామల్ల శ్రీను, చనగాని నారాయణ, లక్ష్మయ్య, గండు నాగేష్, పోటుశ్రీహరి, తాళ్లూరి సూర్యం, పోటు మంగమ్మ,వీసాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

- 32 ఏండ్లు తరువాత అపూర్వ కలయిక
- అలనాటి మధురను భూతులను గుర్తుచేసుకున్న వైనం
- అనాటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**గరిదేపల్లి ప్రజావాణి మే 10:**గరిదేపల్లి మండలం కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 -94 లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఎక్కడెక్కడో వివిధ హోదాలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులు అంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. 32 ఏళ్ల తరువాత కలుసుకొని అలనాటి మధురాను భూతులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్య నేర్పిన గురువులకు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘన సన్మానం చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ, చదువుల తల్లి సరస్వతి మాత చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు, పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువులకు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు.మనం మన పిల్లలను ఎంత మంచిగా సూసుకుంటున్నామో మనకు జన్మనిచ్చి సమాజంలో ఒక ఉన్నత మైన స్థానంలో నిలిపిన మన తల్లిదండ్రులను కూడా అంతకంటే మంచిగా సూసుకోవాలని ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో అలనాటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అచ్చయ్య,భవాని,వెంకటేశ్వర్లు,సైదా చారి,సైదులు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# పది, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సత్కారము

- వివేక నంద కాలనీకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులు
- అభినందించిన కూటమి నేత హ నుమంతు మురళీ మోహన్ దొర

**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ ప్రజలు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సత్కారము చేశారు .అభినందించిన కూటమి నేత హనుమంతు మురళీ దొర



వివేకానంద కాలనీలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం ఈ సంవత్సరం టెన్త్ ఆలాగే ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో, వివేకానంద కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది.కాలనీకి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను కాలనీ పెద్దలు, యువత మరియు వాసులు అభినందించి సత్కరించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించడం విశేషం. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ వాసులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాతకు అశనిపాతం

- అకాల వర్షంతో ఆగమైన 'మక్క' రైతు
- మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో తడిసి ముద్దైన ధాన్యం
- వారాల తరబడి నిరీక్షణ ఒక్క రాత్రిలో నిలువునా ముంచిన వరుణుడు





**నల్లబెల్లి, మే 10 ప్రజావాణి :**నేలతల్లిని నమ్ముకుని ఆరుగాలం శ్రమించిన అన్నదాతను అకాల వర్షం నిలువునా ముంచింది. నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన అకస్మాత్తు వర్షం రైతుల కష్టాన్ని బురదపాలు చేసింది. విత్తనం వేసింది మొదలు పంట చేతికొచ్చే వరకు అడుగడుగునా ఎదురైన అడ్డంకులను అధిగమించి పండించిన పంట, కొనుగోలు కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం, ప్రకృతి కన్నెర్రతో కళ్ల ముందే తడిసి ముద్దయింది.

అంతులేని నిరీక్షణ. అంతుచిక్కని నిబంధనలు

మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మొక్కజొన్నను తీసుకొచ్చి వారాలు గడుస్తున్నా కొనుగోలు ప్రక్రియలో పురోగతి లేకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తేమ శాతం పేరుతో కొందరు, వేలిముద్రలు పడటం లేదని మరికొందరు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.సరిపడా గోనె సంచులు లేకపోవడం, లారీలు రాకపోవడంతో ఆకాశం కింద కుప్పలు పోసి కాపాడుకోవాల్సి వస్తోంది.45 డిగ్రీల భానుడి భగభగలకు తట్టుకుంటూ, రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా బస్తాలను కాపాడుకుంటున్న రైతుకు చివరకు ప్రకృతి కోపం శాపంగా మారింది.కన్నీరు మున్నీరవుతున్న రైతన్న దళారీలు దోచుకున్నారు. ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రకృతి కూడా మా నడ్డి విరిచింది అంటూ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కొరతను దాటుకుని పంట పండిస్తే, ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని కొంటారో లేదో అన్న ఆందోళన వారిని వెంటాడుతోంది బస్తాల్లో ఉన్న మొక్కజొన్న మొలకలు వచ్చే ప్రమాదం ఉందని, తక్షణమే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.అన్ని పరీక్షల్లో నెగ్గి, పంటను గట్టెక్కించిన రైతు. వరుణుడి పరీక్షలో ఓడిపోయి దీనస్థితిలో ఉన్నాడు. చేతికొచ్చిన పంట చేజారిపోతుంటే చూడలేక తల్లడిల్లుతున్న అన్నదాతను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి, తడిసిన ప్రతి గింజా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో రైతు హృదయం కోలుకోలేని దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భక్తులకు వసతిని ముందస్తుగా రిజర్వ్ చేసుకునేందుకు మరియు ఆయా అర్జిత సేవలను దర్శనం టికెట్లు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే10 (ప్రజావాణి)**శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు మరియు ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆయా పౌరసేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందవచ్చునని అన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఈ వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం,రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 17 ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు.అదేవిధంగా వసతిని ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునేందుకు మరియు అన్ని ఆర్జితసేవా టికెట్లు, శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నిటికెట్లను ఆన్‌లైన్‌లో పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ www.aptemples.ap.gov.in లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ www.srisailadevasthanam.org లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు.దేవదాయశాఖ లేదా దేవస్థాన అధికారిక వెబ్సైట్ల ద్వారా రిజిస్ట్రేషన్ పొందునప్పుడు ఫోన్పే ద్వారా లేదా గూగూల్ పే ద్వారా నగదు మొత్తము వ్యక్తి గత ఖాతాలోకి జమ చేయమని ఎక్కడా అడగడం జరగదని కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు.కాబట్టి ఎవరైనా ఫోన్పే ద్వారా లేదా గూగూల్ పే ద్వారా నగదును తమ ఖాతాలో చెల్లించమని అడిగినప్పుడు దానిని సైబర్ మోసంగా గుర్తించాలని వారు సూచించారు.ఈ విషయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు.దేవస్థాన మరియు దేవదాయశాఖ వెబ్‌సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.అదేవిధంగా క్షేత్రపరిధిలో ఎనిమిది ప్రదేశాలలో కియోస్కు మిషన్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. మరో 12 ప్రదేశాలలో కూడా వీటిని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సందేహ నివృత్తి కోసం భక్తులు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చునని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# గుగూలోతు మోతి గారి పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ కృష్ణ నాయక్



**గరిదేపల్లి ప్రజావాణి మే 10:** గరిదేపల్లి మండలం సీత్లాతండా గ్రామకి గుగులోతు మోతి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలయేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గరిదేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుగూలోత్ కృష్ణ నాయక్ ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ అధ్యక్షులు గుగూలోతు రాంబాబు నాయక్ గుగులోతు బాబు నాయక్ గుగూలోతు లక్ష్మణ్ నాయక్ గుగూలోతు రాముడు నాయక్ గుగూలోతు నాగేష్ గుగూలోతు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





**మన ప్రజావాణి ఖమ్మం ప్రతినిధి మే 10:** రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సుడా చైర్మన్ గా నియమితుడైన సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఖమ్మం లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, తనకు సుడా చైర్మన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపి,శాలువా తో సన్మానించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చలకాయల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్..



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి మే 10:**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సోదరుడు వేమిరెడ్డి రామకోటారెడ్డి–వెంకట్రావమ్మ కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని నూతన వధూవరులు ప్రసన్న కుమార్ రెడ్డి–రేష్మా భార్గవి లను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో భానోతు రాంమూర్తి నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,శీలం వెంకటరెడ్డి, గోపాలరావు,బోగ్గుల గోవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఇలవల రోశమ్మ గారికి నివాళులర్పించిన నాయకులు

- పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ.



**ముదిగొండ ప్రతినిధి మే 10 ప్రజావాణి:**ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలవల పుల్లారెడ్డి మాతృమూర్తి ఇలవల రోశమ్మ గారి భౌతిక కాయాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**గరిడేపల్లి ప్రజావాణి మే 10** గరిడేపల్లి మండలం లోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2009 – 2010 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులు ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడుమర్తి వీరబాబు వహించారు. వారికి క్రమశిక్షణ, విద్యాభ్యాసం అందించిన అప్పటి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పూర్ణ చంద్రారెడ్డి ఉపాధ్యాయులు ఏం బాలు సిహెచ్ నరసయ్య ఏలేటి వినోద్ కుమార్ ఉపేందర్ శ్రీదేవి రెహానాబేగం పద్మజ ఇట్టి కార్యక్రమాలను ఉద్దేశించి ఆ రోజుల్లో విద్యార్థులతో గడిపిన మధురస్మృతులను స్మరించుకుంటూ విద్యార్థిని విద్యార్థులు వారిని పూలమాలలు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లావుద్దీన్, గోపి, మురళి, నాగ శేఖర్, సునీత, విజిత, ప్రశాంతి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన మధిర నియోజకవర్గ నూతన అధ్యక్షులు



**మన ప్రజావాణి మధిర ఆర్ సి మే 10:**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మధిర నియోజకవర్గానికి చెందిన నూతన కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతన అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా వారు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన గుడిపుడి బుచ్చిరామయ్య, మధిర పట్టణ అధ్యక్షుడిగా తలుపుల వెంకటేశ్వర్లు, మధిర మండల అధ్యక్షుడిగా పారుపల్లి విజయ్ కుమార్‌లు ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి వచ్చి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, వారికి పలు కీలక సూచనలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలి." అని సూచించారు. పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై భట్టి విక్రమార్క వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమవారం, మే 11, 2026 | ప్రజావాణి తెలుగు డైలీ



# ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు



**గరిడేపల్లి ప్రజావాణి మే 10:**గరిడేపల్లి మండలం నుండి ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లిన బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు రావుల ఆంజనేయులు బుడిగ వెంకన్న ఉల్లెందుల వెంకటయ్య తదితరులు ఈ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు

# బేగంపేటలో హనుమాన్ స్వాముల సహకారంతో ఆలయ సుందరీకరణ



**బెజ్జంకి, మే 10(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలపరిధిలోని బేగంపేట గ్రామంలో గల పాత హనుమాన్ దేవాలయాన్ని హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ మాలధారణ స్వాములు సంయుక్తంగా తమ సొంత ఖర్చులతో సుందరీకరించారు. ఆలయ పరిసరాలను శుభ్రపరిచి ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయ సేవకులు నార్ల బాలచంద్రం మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుంటారని తెలిపారు. ఆలయంలోని హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కాకతీయులు, శాతవాహనుల కాలంలో జరిగినట్లు గ్రామ పెద్దలు చెప్పుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయాన్ని దర్శించుకుంటారని, హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములు ఆలయ అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆలయ సేవలో పాల్గొంటున్న స్వాములకు, వారి కుటుంబాలకు హనుమాన్ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు.

# మక్కజొన్న పంట దగ్ధం

- కౌలు రైతు నిలువునా మునక
- సుమారు రూ.2.50 రెండు లక్షల యాభై వేల మేర నష్టం





**చెన్నారావుపేట మే 10 (ప్రజావాణి) :**చేతికొచ్చిన పంట అగ్నిపాలవ్వడంతో ఓ కౌలు రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ అనే రైతు, 3ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని అప్పులు తెచ్చి మక్కజొన్న సాగు చేశాడు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగడంతో పంట పూర్తిగా దగ్ధమైంది.?సుమారు 2.50 రెండు లక్షల యాభై వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోతున్నాడు. కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిదవడంతో యాకుబ్ రోదిస్తున్న తీరు గ్రామస్థులను కలచివేసింది. అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దండేపల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య డి ఆర్ డి ఓ కిషన్



**మంచిర్యాల జిల్లా( ప్రజావాణి మే 10 తారీకు ):....**కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులతో మాట్లాడారు. లారీలు రావడంలేదని పలు రైతులు చెప్పడంతో అదనపు కలెక్టర్ వెంటనే స్పందించి, లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తో పాటు, ఆర్టీవో అధికారులకు ఫోన్ చేసి లారీలు పంపాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు సరిపడా లారీలు సమకూర్చి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట తాసిల్దార్ రోహిత్ దేశ్పాండే, ఎంపీడీవో ప్రసాద్ ఎం పి ఓ కే ప్రసాద్ ఐకెపి సిబ్బంది ఉన్నారు.

# యువత ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్‌కు ఘన సన్మానం




**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి పట్టణ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఎస్ఐ సతీష్ ని జమ్మికుంట యువత ఘనంగా సన్మానించిందిఇటీవల ఆయన బదిలీపై సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి బదిలీ పై వెళ్తుండగా ఆదివారం యువత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారుఈ సందర్భంగా యువత మాట్లాడుతూ ఎస్ఐ సతీష్ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుండేవారని కొనియాడారు. యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. మిరుదొడ్డిలో కూడా ఆయన మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో జమ్మికుంట యువత పాతకాల ప్రవీణ్ సింగిరెడ్డి రంజిత్ రెడ్డి రాజకుమార్ అంబాల అరుణ్ నాగరాజు వెంకటేష్ ప్రకాష్ రాజ్ సంతోష్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లకీ ఉత్సవం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 10 (ప్రజావాణి):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (10.04.2026) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# యుద్ధము పేరుతో భారిగా ప్రజలపై అర్థిక భారము మోపారు

- గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్థిక మంటలు రేపారు..
- వాణిజ్య గ్యాస్ ధరలు వెయ్యి రూపాయలు పెంచారు.
- వంట నూనెలు ధరలు భారిగా పెంచారు.
- సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టారు ..
- ధరలిట్లా పెరిగిపోతే ?
- ఏమి కొనేట్లు ఉంది...
- ఇంకేమి ఏమి తినేటట్లు ఉంది..









**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రజలు మంచి పరిపాలన కోసము అదికార మార్పిడి కోసము కూటమి సర్కారుకు ప్రజలు అధికారం ము ఇచ్చారు. అంతే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు పై భారీగా అర్థిక భారము మోయలేనివిదంగా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఇంటికి కోసము వాడుతున్న వంట గ్యాస్ ధరలు పెంచారు. దీంతో గ్యాస్ బండను కొనలేక అర్థిక ఇబ్బందులులుఓ పడుతున్నారు. అవసరానికి గ్యాస్ సిలిండర్ సరఫరా చేయ లేక. పోయారు అని వినియోగ దారులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.. ఇక్కడ తో ఆగకుండా వాణిజ్య గ్యాస్ ధరలు పెంచేసి సరఫరా లో. ఇబ్బందులు పడుతున్నారు. వంట గ్యాస్ ధరలు పెంచేసి వంటఇంట్లో అర్థిక దోపిడి చేస్తున్నారు.. అలాగే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంతో సామాన్య, మధ్య వర్గాల ప్రజలకు మరో కొత్త అర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారు. నిజానికి అవసరాల కోసం పట్టణాలకు వెళితే టైం లో పనులు పూర్తి కాక పోవడము తో మధ్యాహ్నము బోజనానికి హోటల్స్‌కు వెళితే ధరలు పెంచారని వినియోగదారులు వాపోతున్నారు. అలాగే వంట నూనెలు ధరలు భారిగా పెంచారు. దీంతో అన్నీ వర్గాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పెంచిన ధరలను తగ్గించాలని ఉద్దాన ప్రాంత ప్రజలు కోరుతున్నారు..ప్రజలకు అర్థిక బాధల్లో కి పాలకులు నెట్టారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.. అప్పటి కైన పాలకులు గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని కోరుతున్నారు..

# 3000 వేల గోనె సంచుల గోల్‌మాల్!

- చెన్నారావుపేటలో అధికారుల చేతివాటంపై బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
- ఎమ్మెల్యే సొంత మండలంలోనే అరాచకమా?
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పర్యటనలో బాగోతం వెలుగులోకి..



**చెన్నారావుపేట మే 10 ప్రజావాణి :**రైతన్నను ఆదుకోవాల్సిన అధికారులే వారి పొట్ట కొడుతున్నారా? పండించిన పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అల్లాడుతుంటే.. గోనె సంచుల పంపిణీలో అధికారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తాజాగా చెన్నారావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకున్న గోనె సంచుల వ్యవహారం పెను దుమారం రేపుతోంది. సుమారు 3,000 గోనె సంచులు మాయమవ్వడంపై రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గంటల వ్యవధిలోనే లెక్కల్లో తేడాలు!

అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చెన్నారావుపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఆయన వద్ద వెళ్లబోసుకున్నారు. గోనె సంచుల లభ్యతపై పెద్ది సుదర్శన్ రెడ్డి అక్కడే ఉన్న సీఈవో చిట్టే రవిని ప్రశ్నించగా.. 10,000 సంచులు సిద్ధంగా ఉన్నాయని సమాధానం ఇచ్చారు. తీరా రైతులు తమకు కావాలని ఇంచార్జ్ కట్టారెడ్డిని అడగగా, కేవలం 7,000 సంచులు మాత్రమే ఉన్నాయని చెప్పడం గమనార్హం. కేవలం గంటల వ్యవధిలోనే 3,000 గోనె సంచులు ఎటు వెళ్లాయని, అధికారులు ఎవరికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ నిలదీస్తున్నారు.

కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే పంపిణీ?

ప్రజా పాలన అంటే ఇదేనా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబితేనే కాంటాలు పెడుతున్నారని, వారు చెబితేనే గోనె సంచులు ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హులైన రైతులకు మొండిచేయి చూపుతూ, ప్రైవేట్ వ్యాపారస్తులకు సంచులను దారి మళ్లిస్తున్నారని మండిపడుతున్నారు. ఇంచార్జ్ అధికారి కట్టారెడ్డి డబ్బులు తీసుకుని ఈ 3,000 సంచులను పక్కదారి పట్టించారని రైతులు బహిరంగంగానే ఆరోపించారు. టోకెన్ల జారీలో కూడా గందరగోళం సృష్టిస్తూ అధికారుల పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే బాధ్యత వహించాలి:బీఆర్ఎస్ డిమాండ్

స్థానిక ఎమ్మెల్యే సొంత మండలంలోనే ఇలాంటి అక్రమాలు జరగడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ ధ్వజమెత్తారు. ఎండ తీవ్రత, వర్షాలతో పంటను కాపాడుకోలేక రైతులు అవస్థలు పడుతుంటే, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి స్థానిక ఎమ్మెల్యేనే పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే గోనె సంచుల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పారదర్శకత లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి






**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):**జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డిడిమాండ్. చేశారుఆదివారం రోజున స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ కొంకటి చంద్రయ్య అధ్యక్షతన జరిగిందిసమావేశానికి హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూజిల్లాలో అన్నదాతలు కొనుగోలు సెంటర్లలో అరిగోస పడుతున్నారని సమస్యలు పరిష్కరించాల్సిన కిందిస్థాయి అధికారులే మామూళ్ల కు కక్కుర్తి పడి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారుతేమా తాలు పేరుతో క్వింటాల్ ధాన్యానికి 5 నుండి 8 కిలోలు కోత విధిస్తున్నారని ఏ గ్రేడ్ ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కింద రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకుంటున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారుకొనుగోలు సెంటర్లలోకనీససౌకర్యాలైనమంచినీరుటార్పాలిల్లు టెంట్లు వాష్ రూమ్ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారులారీల కొరతను పరిష్కరించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఆలస్యం చేయొద్దు అన్నారుఅన్ని రకాల పంటలకు క్వింటాల్కు 500 బోనస్ వెంటనే రైతులు అకౌంట్లో జమ చేయాలని రైతు భరోసా నిధులు జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారుపెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులు యాసంగి ప్రారంభంలో ఇవ్వాల్సిన డబ్బులు యాసంగి పూర్తయినప్పటికీ రైతులు అకౌంట్లో జమ చేయకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఈనెల 11న ధర్నా ఉంటుందనిధర్నాను జయప్రదం చేయాలన్నారుస్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు మండలకేంద్రంలో నిర్మించిన500రెండు పడక గదుల ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఎవరికి ఇండ్లను కేటాయించకపోవడం మూలంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా తయారయ్యాయన్నారు నెల రోజుల్లో అర్హులైన పేదలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలని లేనియెడల అర్హులైన లబ్ధిదారులతో ఇండ్లను స్వాధీనం చేసుకొని పేదలు నివాసంఉంటారనిహెచ్చరించారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రులను మూసివేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నీటి ఎద్దడి నివారణ కు అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎక్కడికి అక్కడ చలివేంద్రాలు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రైతు కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారురైతు వ్యతిరేక విత్తన చట్టం విద్యుత్ సంస్కరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, వి బి జి రామ్ జి పథకాన్ని తెచ్చారని ఇది ముమ్మాటికి వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టే చట్టమన్నారుకొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్నికొనసాగించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మండల కమిటీ సభ్యులు ప్రతాప శ్రీనివాస్ చంద్రయ్య, ఉమ్మడి దేవేందర్ బోరగాల కుమార్ ఇమ్మడి శ్రీకాంత్ రాచపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ లక్ష్మణ్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్ సింగిరెడ్డి పద్మారెడ్డి

**మేడిపల్లి మే 10( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో డాక్టర్ లక్ష్మణ్ అస్తమ,చెస్ట్ ఆస్పత్రి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని హాస్పిటల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్,మేడిపల్లి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆస్తమా,ఛాతీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు ఈ క్లినిక్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హాస్పిటల్ యాజమాన్యానికి వైద్య సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి లక్ష్మణ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి,జనార్ధన్,ప్రమోద్ కుమార్ ప్రశాంత్,బొమ్మక్ రమేష్,నర్సింగ్ రావు,శెట్టి, రాజకీయ నేతలు,మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

● ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్





**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం హుజూరాబాద్ జమ్మికుంట ఇల్లందకుంటవీణవంక మండలలో పలు వివాహ శుభకార్యాలు వివాహ రిసెప్షన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ దిలీప్ కుమార్ వైస్ చైర్మన్ జావిద్ హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ గందే శ్రీనివాస్ ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరికొమ్ముల పావని వెంకటేష్, కమలాపూర్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి కౌన్సిలర్లు ఎం.ఏ ఫెరోజ్ చింతల శ్రీనివాస్ గంగ్రపల్లి సర్పంచ్ తోట లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ పతకాల రమేష్,సీనియర్ నాయకలు మహిపాల్ రెడ్డి మైనారిటీ నాయకులు అంజాద్ ఖాన్ యాసిన్ జానీ తదితరులు పాల్గొన్నారు

# పలాస జంట పట్టణాల్లో పెరుగుతున్న దొంగతనాలు..

- దొంగ లను అనతి కాలంలో అరెస్టు చేస్తున్న పోలీస్.
- అయినా పలాస లో దొంగ తనము, క్రైమ్ పెరుగుతుంది
- కాశీబుగ్గ పోలీస్ కు తలనొప్పిగా మారాయి.
- సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే నేరస్తులను వేగంగా అదుపులోకి తెగలం అంటున్న పోలీసులు
- సిసి కెమెరాలు లేక పోవడము వల్ల
- నేరాలు జరిగే అవకాశాలు ఉన్నాయి..







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో ఇటీవల దొంగ తనాలు రోజూ రోజుకు పెరుగుతున్నాయి.మొన్న పలాస లోని బంగారం షాపులో బంగారం దొంగా తనము చేశారు.అంతర్ రాష్ట్ర ముఠా ను జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు కాశీబుగ్గ పోలీస్ అనతి కాలంలో పోలీసులు దొంగలను పట్టుకున్న పోలీసులు పట్టుకున్నారు. శనివారం జరిగిన దొంగ తనము అలాగే కొత్త రకము క్రైమ్ పెరుగడం వల్ల దొంగలను పట్టుకొని సన్నాహాలు చేస్తున్నారు పోలీస్..ఇటీవల కాశీబుగ్గ జిఎంఇ కాలనీ ఒక ఇంటిలో దొంగతనం జరిగింది. ఆ కాలనీ లో సీసీ కెమెరాలు లేకపోవటం వలన దొంగతనం చేసిన వారిని గుర్తించటం అవ్వలేదు. అందుకు గాను అక్కడ ఉన్న కాలనీ వారితో ఆదివారం సమావేశం చేశారు.ఏర్పాటు చేసి కెమెరాలు యొక్క ఆవశ్యకత వివరించగా వారు కాలనీ లో 16 కెమెరాలు ఏర్పాటు చేసుకొనుటకు నిర్ణయించుకున్నారు. అలాగే మన పలాస కాశీబుగ్గ పట్టణములో అన్నీ వీధులు వారు కూడా ఈ విధంగా వీధికి 6 నుండి 10 కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీస్ వారికీ సహకరించాలి. దీని వలన వీధిలోకి కొత్త వారు వచ్చిన, ఏవైనా దొంగతనాలు జరిగిన వెంటనే కేసు డిటెక్ట్ చెయ్యటానికి చాలా ఉపయోగపడుతుంది..నీ పోలీసు అధికారులు చెబుతున్నారు.

# బొమ్మనపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మామిడి సంపత్ ఎన్నిక

● ఉపాధ్యక్షుడిగా పెండెల కిరణ్

● ప్రధాన కార్యదర్శిగా ఎంద్ర రాజ్ కుమార్ ఎంపిక






**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం రోజున నిర్వహించబడ్డాయి. గ్రామంలోని సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మామిడి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పెండెల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎంద్ర రాజ్ కుమార్ ఎంపికయ్యారు.అలాగే డైరెక్టర్లుగా మామిడి మల్లయ్య, మామిడి రాజయ్య, మామిడి రాజు, కీసర శంకర్, నేల్లి సదానందం, మామిడి వెంకటయ్యలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మూడోసారి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ మామిడి సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. బొమ్మనపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో ప్రస్తుతం 75 సభ్యత్వాలు ఉండగా, ముదిరాజ్ కుల సంఘంలో 109 సభ్యత్వాలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సభ్యత్వం కల్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.నూతన కమిటీ సభ్యులంతా ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు.

# షాబాద్ అనుమతుల్లేని పాఠశాల నిర్వహణపై ఆరోపణలు

- మాగ్నెట్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లె న్స్ పై ఆరోపనలు
- పేద ప్రజల పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ప్రిన్సిపాల్ ఆనంద్‌పై ఆరోపణలు
- గ్రామ పంచాయితి అనుమతులు లెక కుండానే పాఠశాల నిర్మాణం
- నోటిసులు ఇచ్చిన పట్టింపులేదు












**షాబాద్//మే10( ప్రజ వాణి):** షాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మాగ్నెట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌పై స్థానికుల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే పాఠశాలను నిర్వహిస్తూ పేద ప్రజల పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని కొందరు తల్లిదండ్రులు మరియు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యం పూర్తి అనుమతులు పొందకుండానే అడ్మిషన్లు చేపడుతోందని, ఆధునిక విద్య పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలు తమ పిల్లలకు మంచి విద్య అందుతుందనే ఆశతో చేరుస్తుండగా, పాఠశాల అనుమతుల విషయంపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు.ప్రిన్సిపాల్ ఆనంద్ ఆధ్వర్యంలో స్కూల్ నిర్వహణ జరుగుతుండగా, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అయితే, ఈ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం స్పందించాల్సి ఉంది.

# సాంస్కృతిక కార్యక్రమాలు





**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 10 (ప్రజావాణి ):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (10.05.2026) ఎస్.కె. డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, మూషికవాహన, లింగాష్టకం, శంభో..శివశంభో, నమశ్శివాయతే తదితర గీతాలకు సహస్ర, కీర్తి, సాహిత్య, దీక్షిత, అక్షర, ప్రణతి, దివ్య, వాగ్దేవి, సృజన, శరణ్యశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# టీజేఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ విజయవంతం చేయండి

● మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి



**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):** లతెలంగాణ జన సమితి టీజేఎస్ పార్టీ 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి పిలుపునిచ్చారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ప్లీనరీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను టీజేఎస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అరికిల్ల స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ రథసారధి,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజల పక్షాన నిలుస్తోందని ఆమె గుర్తు చేశారుధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని స్రవంతి పేర్కొన్నారుకాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయులు ఆశించిన తెలంగాణ పునర్నిర్మాణమే మా లక్ష్యం ఆ దిశగా అడుగులు వేస్తూ పారదర్శకమైన పాలన కోసం ప్రజలను చైతన్యపరుస్తున్నాం అని ఆమె తెలిపారు.ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి జమ్మికుంట మండలం నుంచి కార్యకర్తలునాయకులు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లెర్ల శ్రీనివాస్ కోరారు. ఈ ప్లీనరీ ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్ నాయకులుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



**గరిడేపల్లి ప్రజావాణి మే 10** గరిడేపల్లి మండలంలోనికాల్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఉప సర్పంచ్ పోరళ్ల వెంకటేశ్వర్లు గారి కుమార్తె వివాహ వేడుకలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బచ్చలకూరి మట్టయ్య సందీప్ పెండెం ముత్యాలు దేవదానం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిది

● ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 10:** ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఈరోజు ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 21 మంది లబ్ధిదారులకు రూ.10 లక్షల 25 వేల రూపాయల విలువైన CMRF చెక్కులను అందజేయడం జరిగినది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్సీ తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానానికి దర్శనానికి వచ్చే భక్తులకి నల్లమల చెక్ పోస్ట్ వేళలను గంట సడలించాలని డిమాండ్

**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 10 (ప్రజావాణి ):** శ్రీశైల దేవస్థానానికి నికి వెళ్లే నల్లమల ఘాట్ రోడ్లోని అటవీ శాఖ చెక్ పోస్టులను గంట పాటు సడలించాలని పలువురు భక్తులు, ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. దోర్నాల వద్ద రాత్రి 10 గంటల వరకు, శిఖరం వద్ద ఉదయం ఐదు గంటలకే వాహనాలను అనుమతించాలని అఖిలభారత హిందూ సమాఖ్య అధ్యక్షుడు ఏ – కాశయ్య కోరారు .



# అగ్రకులాల చేతిలో మాదిగ బిడ్డ హత్య.



**మంథని.** మంతని మండలం లోని గాడిదల గండి సమీపంలో జూల వంశి అనే దళిత యువకుడ్ని అతి దారుణంగా చంపి శవాన్ని పడేశారు అతను రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె దళిత యువకుడు జూల వంశీ నీలం అలేఖ్య గౌడ్ తో పరిచయం ఉందనే నెపంతో నీలం నవీన్ కాపు అలేఖ్య ము త్ర భాస్కర్ ముగ్గురు కలిసి అతి దారుణంగా హైదరాబాదు లో హత్య చేసి మంథనిదగ్గర్లోని గాడిదల గండి గుట్ట కింద శవాన్ని పడేశారు 29 నాడు అతను కనబడకుండా పోయాడని ఫస్ట్ తారీకు నాడు అతని తల్లి శంకరమ్మ సంబంధిత గోదావరిఖని టూ టౌన్ లో ఫిర్యాదు చేశారు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముద్దాయిలను గుర్తించడంలో విఫలమైనందున వంశీ హత్యగావింప పడ్డాడని ఎమ్మార్పీఎస్ ఆటో జేఏసీ మరియు దళిత సంఘాలు సంబంధిత స్థలంలో ధర్నా చేయడం జరిగింది . ఏసిపి మడత రమేష్ మరి పోలీసులు ధర్నా వద్దకు వచ్చి హత్య చేసిన వారు లొంగిపోయారని వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మంతన్ చందు రవికుమార్ బాపు రవికుమార్ శ్రీను చంద్రశేఖర్ చంద్రమౌళి పాల్గొన్నారు

# ఆలయం పై రాజకీయం సరికాదు



**ప్రజావాణి శాయంపేట:** కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు ప్రజల సహకారంతో అద్భుతంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం పై రాజకీయం చేయడం తగదని ఇలాంటి చర్యలను వెంటనే మానుకోవాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ ధూదీపాల తిరుపతిరెడ్డి మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిని నీరుకార్చేందుకే అధికార పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులు పూర్తి చేసి టిటిడి కి అప్పగించడానికి ఆలయ ధర్మాకర్తలు అయిన గండ్ర దంపతులు సిద్ధంగా ఉన్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు అనైతికంగా నూతన ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు ఒక మహిళ ప్రజా ప్రతినిధి అని చూడకుండా పోలీసులు గండ్ర జ్యోతి పట్ల వ్యవహరించిన తీరును ఖండిస్తున్నాను అని అన్నారు భూపాలపల్లి నియోజకవర్గంలో పోలీసులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు ఎప్పటికీ అధికారం ఒక్కరికే శాశ్వతం కాదని అన్నారు ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం పనులు చేపడితే మొదటి నుండి పలు రకాల ఆటంకాలు సృష్టించారని అని అన్నారు ఒక గుడిని రాజకీయాల్లోకి లాగడాన్ని నియోజకవర్గ ప్రజలంతా గమనిస్తున్నారు అని అన్నారు

# అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో లెట్స్ షైన్ సమ్మర్ క్యాంప్




**చెన్నారావుపేట మే 10 ప్రజావాణి :**మండల కేంద్రంలోని అమీనాబాద్ టీజీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ పిఎం శ్రీ లో మే 11 నుండి 25 వరకు లెట్స్ షైన్ పేరుతో వేసవి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రతిరోజూ ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ క్యాంప్ కొనసాగుతుంది. ఇందులో విద్యార్థులకు సంగీతం, నృత్యం, వేద గణితం, కమ్యూనికేషన్ స్కిల్స్, కరాటే మరియు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తారు అని అన్నారు.కేవలం 100 మందికి మాత్రమే అవకాశం ఉన్న ఈ శిబిరంలో పాల్గొనే వారికి ప్రతిరోజూ అల్పాహారం అందిస్తారని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు వెంటనే పాఠశాల కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి కోరారు.

# నవవధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్

- ఘనంగా కుండే రజిత-రాములు కుమార్తె వివాహం



**చెన్నారావుపేట మే 10 ప్రజావాణి :**మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన వివాహ వేడుక కన్నుల పండువగా సాగింది. బిఆర్ఎస్ మాజీ వార్డు మెంబర్ కుండే రజిత-రాములు దంపతుల పుత్రిక శృతి-అఖిల్‌ల వివాహానికి మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ సారంగం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, నాయకులు భూక్య రవి, దేవ్ సింగ్, వీరస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రామకృష్ణపురం గ్రామము లో కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి సందర్శన





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ రామకృష్ణ పురము గ్రామంలో కాదీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి ఆధ్వర్యములో అవగాహన సదస్సు జరిగింది. రామకృష్ణపురం గ్రామశీ సందర్శించి, గ్రామ జంక్షన్లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి నారీ శక్తి గురించి, కొత్త చట్టాల గురించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అవగాహన కల్పించి, గ్రామంలో దేవాలయాలు, మసీదులు, చర్చ్ లు ఏమైనా ఉంటే వాటికి సీసీ కెమెరాలు అమర్చమని, అదేవిధంగా గ్రామంలో ఏమైనా పండుగలు గాని, ఉత్సవాలుగాని జరిగినప్పుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వమని తెలియచేయయడం జరిగింది. అదేవిధంగా సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్, పేకాట, గంజాయి, నాటు సారా అక్రమ రవాణా మరియు అమ్మకం గురించి అవగాహన కల్పించి, బాల్యవివాహాలు, మహిళలపై జరుగు నేరాలు, 112 కాల్ ఉపయాగం, మొదలైన వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం.జరిగిందని ఎస్ ఐ నరసింహమూర్తి తెలిపారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక

- సంఘం అధ్యక్షునిగా పింగిలి రమేష్ ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్

**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం లోని కోరపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షునిగా పింగిలి రమేష్ స్వామి కుమారుడు ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్, సెక్రటరీగా మద్దెర్ల రమేష్ ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా కొండవేనా పోషాలు టంగుటూరి సంజీవ్ పింగిలి సంపత్, టంగుటూరి ఉమేష్ తీగల మల్లేష్ టంగుటూరి శ్రీనివాస్ లను ఇరు కులాల సభ్యుల



సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ అరుణ జ్యోతి ఎన్నికల



అధికారిగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు గ్రామస్థులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# రాజబాబుకు హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి

- కరీంనగర్ సిపి గౌస్ అలం చేతుల మీదుగా అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాజబాబు

**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):**విధి నిర్వహణలో సమర్థతను చాటుతూ అధికారుల ప్రశంసలను పొందుతూ ఉ త్తమ కానిస్టేబుల్ గా పేరు పొందిన బోడెల్ల రాజబాబు 1998లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందారు. 5 సంవత్సరాల కాలం పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ లో పనిచేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన అనంతరం బదిలీపై హుజురాబాద్, వీణవంక కు బదిలీపై వెళ్లారు. అనంతరం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం లో ఒకటిగా చేరి తన సత్తా చాటుతూ అంచే లంచలుగా ఎదుగుతూ ఇల్లందకుంట పోలీస్



స్టేషన్ కు కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందగా కరీంనగర్ సిపి గౌస్ అలం చేతుల మీదుగా అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాజబాబు



ను మునుగంటి వెంకన్న ,దేవరకొండ శ్రీనివాస్ సత్యం రమేష్ ,భీష్మ చారి శ్రీకాంత్ రవి తిరుపతి ప్రెస్ బాలకిషన్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ ,హెడ్ కానిస్టేబుల్ సంపత్ పున్నం శ్రీనివాస్ దుర్గ శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డి రామకృష్ణ తో పాటు జమ్మికుంట వాకర్ అసోసియేషన్ సభ్యులు శాలువతో సత్కరించి అభినందించారు.

# సిద్దిపేట పట్టణంలోని చోరికి పాల్పడ్డ వ్యక్తి నీ రిమాండ్ కు తరలించడం జరిగింది

- సీఐ ఉపేందర్

**సిద్దిపేట్ మే. 10( ప్రజావాణి):**సిద్దిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న "బాబా కమ్యూనికేషన్ అండ్ మొబైల్ షాప్" లో జరిగిన చోరీ కేసును సిద్దిపేట-2 టౌన్ పోలీసు వారు ఛేదించడం జరిగింది, పిర్యాదుదారుడు MD అతిబుల్ల మొహమ్మద్ ఖస్రవ 50, నివాసం సాజిద్ పుర ,, ఈ కేసులో నేరస్తుడు శివరాత్రి దివాకర్ (26), వడ్డెర, ఖాతా గ్రామం, నంగునూరు మండలానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ. 12,800 నగదు స్వాధీనం చేసుకున్నారు...ఈ నెల 9వ తేదీన షాప్ యజమాని




ఇంటికి వెళ్లిన సమయంలో నిందితుడు షట్టర్ తెరిచి లోపలికి ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న రూ.14,000 నగదును అపహరించినట్లు విచారణలో వెల్లడైంది.అదేవిధంగా, నిందితుడు 08-05-2026న రాజగోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాతా గ్రామంలో ఓ ఇంటిలో చోరీ చేసి రూ.2,000 నగదు మరియు ఒక వెండి కాలి పట్టీ అపహరించినట్లు కూడా ఒప్పుకున్నాడు. ఈ విధంగా మొత్తం రెండు కేసులను పోలీసులు వేధించారు. నిందితుడిపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 20 చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది.

# దిగువతడకర లో ఘనంగా గంగమ్మ జాతరకు ఏర్పాటు పూర్తి



**తవణంపల్లి మే 10 ప్రజావాణి:** తవణంపల్లి మండల కేంద్రంలోని దిగువ తడకర గ్రామంలో గంగమ్మ జాతర ఉత్సవాలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దిగువ తడకర గ్రామ పెద్దలు, గ్రామస్తుల మేరకు ప్రతి ఏడాది ఆనవాయితీగా భక్తిశ్రద్ధలతో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా ఉందని, అలాగే ఈ ఏడాది కూడా ఈనెల 12 మరియు13 రెండు రోజులు ఘనంగా జాతర నిర్వహిస్తున్నామని అలాగే గ్రామస్తులు మ్రొక్కుబడిని భక్తిశ్రద్ధలతో చెల్లించుకుంటారని, అమ్మవారి వేషధారణతో ప్రజలను ఆకట్టుకుంటాయని, తెలిపారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గంగమ్మ ఆశలు పొందాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు.

# మద్యము సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్ట పరమైన చర్యలు..

- కాశీబుగ్గే సీఐ వై రామకృష్ణ




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**మద్యము సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా మద్యము సేవించి వాహనాలు నడిపిన వారిని గుర్తించి ప్రత్యేక డ్రైవ్ కండక్ట నిర్వహణ చేశారు.ఆదివారము మద్యము సేవించి వాహనాలు నడిపిన ఐదుగురు పై కేసులు నమోదు చేశామని సీఐ వై రామకృష్ణ తెలిపారు..

# మదర్స్ డే సందర్బంగా తల్లిదండ్రుల సేవ ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత గొప్పది అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 10** మదర్స్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తమ తల్లిదండ్రులు వీర్య నాయక్, హషా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి ఆశీస్సులు తీసుకొని దండం పెట్టుకున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రుల సేవ ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత గొప్పదని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పేర్కొన్నారు.

# ఘనంగా మాతృ దినోత్సవ శుభాకాంక్షలు.



**తవణంపల్లి మే 10 ప్రజావాణి :** మాతృ దినోత్సవం సందర్భంగా విద్యావంతురాలైన తల్లికి శుభాకాంక్షలు తెలిపిన ఆమె పిల్లలు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మే నెలలో వచ్చే రెండవ ఆదివారం 10వ తేదీ మాతృ దినోత్సవం గుర్తు చేసుకుంటూ దిగువతడక ర, గ్రామానికి చెందిన అమర రాజా విద్యాసంస్థలో చదువుకుంటున్న పిల్లలు మోనిస్మిత 7వ తరగతి, గౌతమ్ నందీష్ 9వ తరగతి, ప్రేమతో తల్లుల త్యాగాలను ప్రేమాను రాగాలను, గౌరవించే దినంగా భావిస్తూ, గుర్తు చేసుకుంటూ విద్యావంతురాలైన నీలావతి (అమ్మ )కి తమ పిల్లలు బహుమతులు, పూలు ఇచ్చి, మిఠాయిలు తినిపించి, మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మదర్స్ డే సందర్భంగా నీలావతి మాట్లాడుతూ తల్లులు మరియు మాతృమూర్తుల త్యాగాలను ప్రేమానురాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, తెలిపారు. అనంతరం ఆమె ఉన్నత విద్యను బీకామ్,. డీఎడ్,. బి ఎడ్,.ఎంఏ,. ఎం కామ్,. బి ఎల్ ఐ సి,. ఎం ఎల్ ఐ సి,. ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రధాన కారణం తల్లిదండ్రులేనని, అలాగే పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో నేటి సమాజంలో తల్లిదండ్రులు బాధ్యత కలిగి వారికి మంచి భవిష్యత్తు అందించాలని, మాతృ దినోత్సవం గుర్తు చేసుకుంటూ ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మత్స్యకారులపై కాంట్రాక్టర్ దౌర్జన్యకాండ...!

- పందిళ్ళపల్లి శాఖ పరిధిలో ఉన్న ఊరకుంట మాదే అంటూ వీరంగం
- ఆక్కడికి వస్తే తెలుస్తాం.. అంటూ మత్స్యకారులకు బెదిరింపులు
- అవినీతిని ప్రశ్నించి.. మత్స్యకారులకు దక్కాల్సిన వాటిపై పోరాటం చేస్తే..?
- కప్పింపు చర్యలకు పాల్పడిన కాంట్రాక్టర్..?
- పందిళ్ళపల్లి జనరల్ బాడీ సమావేశంలో రెచ్చిపోయిన కాంట్రాక్టర్
- దళారీ వ్యవస్థ లేదు.. అటువంటి అగ్రిమెంట్లు చెల్లవు...?
- రికార్డులు అప్పగించమని చెప్పాం
- త్వరలో అందిన దరఖాస్తు ప్రకారం చర్యలు తీసుకుంటాం
- జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్
- మన ప్రజావాణి సంచలన కథనానికి స్పందించిన జిల్లా అధికారి
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..2


7 | ప్రజావాణి
బాంచన్ దొర కాళ్ళు మొక్కుతాం..!





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్యశాఖ సొసైటీలో అవినీతి అక్రమాలు జరిగాయి అంటూ గత సంవత్సరం అందిన ఫిర్యాదులు మేరకు రాష్ట్రస్థాయి అధికారులు స్పందించి సాక్షాత్తు జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి మత్స్య శాఖ అధ్యక్షుడు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు ఆ నివేదికను రాష్ట్ర స్థాయి అధికారులకు అందించిన నేపథ్యంలో రికవరీ చేస్తూ పదవి నుండి తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు పంచాయతీ నిర్వహించి రాజీయత్నాలు చేసినట్లు తెలిసింది. అధ్యక్షులు మాత్రం తొలగించారు. కానీ మాజీ అధ్యక్షుడు కు బంధువులైన కొందరు మత్స్యకారులుగా ఉంటూ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి కొన్ని సంవత్సరాలుగా చెరువును మరో రెండు కుంటలను స్వాధీనం చేసుకొని మత్స్యకారులకు మొండిచేయి చూపించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అగ్రిమెంట్ చేసుకొని కొన్ని సంతకాలను కూడా ఫోర్జరీ చేసి వ్యవహారం నడిపించారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో రాష్ట్రస్థాయి ఆదేశాల మేరకు మత్స్యకారులకు వారసత్వ సభ్యత్వాలు అది కూడా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన 50 మందికి సభ్యత్వాలు కల్పించారు. దీంతో 148 మంది ఉన్న సంఘంలో కొందరు చనిపోవడం వారసత్వ సభ్యత్వాలు కొన్ని కులాలకు లేకపోవడంతో 123 మంది సభ్యులుగా అధికారులు నిర్ధారించి కార్యకలాపాలు కొనసాగిస్తున్న నేపథ్యం. ఇది ఇలా ఉండగా మన ప్రజావాణి ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు మాజీ అధ్యక్షుడు తో పాటు మరో ఇద్దరు గత కొంతకాలంగా చేపల చెరువులో వేట కొనసాగిస్తూ ఉన్నారని నూతన సభ్యులకు సంబంధం లేకుండా ఉన్న అగ్రిమెంటు ను రద్దు చేస్తూ ఇటీవల పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న 123 మంది సభ్యులుగాను 90 మంది ఏకగ్రీవంగా దళారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఈ ఏడాది ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లలు పెద్ద చెరువుతోపాటు మరో మూడు కుంటల్లో వదిలి ఉపాధి పొందేందుకు పాలకవర్గం ఆధ్వర్యంలో జనరల్ బాడీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ తీర్మానం కాపీని జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో అందించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ మరియుకాంట్రాక్టర్ అనుచరులు ఇటీవల చేపల వేట కొనసాగే అంతవరకు నిశ్శబ్దంగా ఉండి పాలకవర్గం మరియు జనరల్ బాడీ తీర్మానం మేరకు గలువు ఈ నెలాఖరుకు ముగియటంతో కాంట్రాక్టర్ మరియు అనుచరులు మత్స్యకారులపై రెచ్చిపోతూ దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరింపులకు గురి చేయటం విశేషం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో అవినీతికి రుచి మరిగిన కాంట్రాక్టర్ మరియు కొందరు మత్స్యకారులపై దౌర్జన్యం చేయడం పై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా మత్స్యకారులు స్థానికులు మండల ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి వీరభద్రం ఖమ్మం జిల్లా సహాయ సంచాలకులు శివప్రసాద్ ను వివరణ కోరగా తెలంగాణలో దళారీ వ్యవస్థ (కాంట్రాక్టర్) లేదు ఒకవేళ అటువంటి అగ్రిమెంట్లు ఉన్నా చెల్లవని జనరల్ బాడీ తీర్మానం మేరకు చర్యలు తీసుకుంటామని త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు చరణ్ తీసుకుంటామని పాలకవర్గాన్ని రికార్డులు అప్పజెప్పమని ఆదేశించామని అందిన దరఖాస్తు మేరకు కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ కు మత్స్యశాఖ పందిళ్ళపల్లి అధ్యక్ష కార్యదర్శులు ఇటీవల నోటీసులు పంపించారని తెలిసింది. గత 25 సంవత్సరాల నుండి పందిళ్ళపల్లి పెద్ద చెరువుతోపాటు కుంటలపై పెత్తనం కొనసాగిస్తూ దౌర్జన్యకాండకు దిగుతున్నట్లు సీనియర్ మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి పందిళ్ళపల్లి వ్యవహారంలో అందిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకొని మత్స్యకారులను ఆదుకోవాలని జిల్లా మత్స్యకారులు ఒక ప్రకటనలో కోరుతున్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ

- 269 మందికి 89 లక్షల చెక్కులు అందజేత



**కోదాడ, మే 10/ ప్రజావాణి** కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన 269 మంది లబ్ధిదారులకు మొత్తం 89 లక్షల 89 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం తీసుకురావాలని వేధించిన వారిపై కేసు నమోదు

**జమ్మికుంట మే 10 (ప్రజావాణి):** జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు రాలైన ఇగ్గేటి అనూష డబ్ల్యూ/ఓ వయస్సు 26 సంవత్సరాలు కులం కురుమ మడిపల్లి గ్రామ నివాసరాలు తనకు గత సంవత్సరం బుల్లి అజయ్కుమార్ తండ్రి కొమురయ్య వయస్సు 28 కులం కురుమ గ్రామం ఉల్లంపల్లి నివాసులతో పెద్దలు కుదిరిచిన వివాహం జరగగా వివాహ సమయంలో వారి తల్లిదండ్రులు ఎకరం భూమి 8 లక్షల రూపాయలు ఇతర లాంఛనాలతో ఘనంగా వివాహం జరిపించినారు పెళ్లయిన తర్వాత వారు కొన్ని నెలలు కలిసి బాగానే ఉన్నారు .తర్వాత తన యొక్క భర్త తాగుడుకు బానిసై తనని నానా బూతులు తిట్టేవాడు. అట్టి విషయం ఫిర తన అత్తైనా బుల్లి రామకు మామ ఆయన కొమరయ్యకు బావ అయిన రంజిత్ ఆరాలు అయినా మమతకు తెలియజేయగా వారు అతని సపోర్ట్ చేస్తూ తననిని నువ్వు అదనపు కట్నంగా 5 లక్షల రూపాయలు తీసుకువస్తేనే మా ఇంట్లో ఉండాలి లేదంటే ఇంట్లో నుండి వెళ్లిపోవాలని తననిని శారీరకంగా మానసికంగా వేధించినారు ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టినారు. ఇట్టి విషయంలో 22/ 4 /2026 రోజున పెద్దలు అయినా మూగల పరుశరం, కంకాల కుమారస్వామి సమక్షంలో పంచాయతీలు జరిగిన వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. అని తెలుపగా కేసు నమోదు చేయనైనది

# మూతపడిన పాఠశాలకు పునర్జన్మ - గ్రంథాలయంగా మార్చేందుకు సర్వాపూర్ యువకుల సంకల్పం



**మల్యాల, మే 10:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం సర్వాపూర్ (కొత్తపల్లి) గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాల భవనానికి యువకులు పునర్జన్మ ఇవ్వనున్నారు. నిరుపయోగంగా పడిఉన్న భవనాన్ని గ్రంథాలయంగా మార్చాలని గ్రామ యువత నిర్ణయించింది. శనివారం గ్రామానికి చెందిన అంజి, మధుసూదన్, సాగర్, సాయి తదితర యువకులు కలిసి మూతపడిన పాఠశాల ఆవరణను, గదులను శుభ్రం చేశారు. సంవత్సరాలుగా పాడుబడి ఉన్న భవనంలో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి, వినియోగంలోకి తెచ్చేందుకు శ్రమదానం చేశారు.యువకుల ఆకాంక్ష: "గ్రామంలో చదువుకునే విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఒక గ్రంథాలయం అవసరం ఉంది. ప్రభుత్వ భవనం వృథాగా పడి ఉండటం కంటే దాన్ని జ్ఞాన కేంద్రంగా మారిస్తే గ్రామానికి మేలు జరుగుతుంది" అని యువకులు అంజి, మధుసూదన్ తెలిపారు.ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి (MEO)ని కలిసి అధికారిక అనుమతి తీసుకుని, గ్రామ పెద్దల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పుస్తకాలు, ఫర్నిచర్ కోసం దాతల సహాయం కోరనున్నట్లు తెలిపారు.గ్రామ యువకుల ఈ సామాజిక స్పృహను, చొరవను గ్రామస్తులు, మేధావులు అభినందిస్తున్నారు. అధికారులు స్పందించి అనుమతులు మంజూరు చేస్తే మూతపడిన పాఠశాల గ్రంథాలయంగా మారి విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

# కంఠమహేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- గౌడ సంఘ భవన నిర్మాణానికి రూ. 25 లక్షల హామీ





**నల్లబెల్లి, మే 10 ప్రజావాణి :** మండల పరిధిలోని బోల్లోనిపల్లి గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గౌడ సంఘం నాయకులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. గౌడ కులస్తుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే బోల్లోనిపల్లి గ్రామంలో గౌడ కుల సంఘ భవన నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గౌడ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో కులస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే హామీ పట్ల గౌడ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసింది.

# భోజనం చేశాక ఈ మూడు రకాల గింజలను తినండి.. ఎలాంటి సమస్యలు రావు..



భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ, భారంగా అనిపించడం వంటి సమస్యలు చాలా మందిని వేధిస్తుంటాయి. ముఖ్యంగా ఆయిల్ ఎక్కువగా ఉన్న ఆహారం లేదా భారమైన భోజనం చేసినప్పుడు జీర్ణక్రియ నెమ్మదిగా మారుతుంది. ఇలాంటి సమస్యలకు సహజసిద్ధమైన పరిష్కారంగా సోంపు, వాము, జీలకర్ర గింజలను నమలాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన మోతాదులో ఈ గింజలను తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు పొట్ట అసౌకర్యాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. భోజనం తర్వాత ఈ మూడు గింజలను నమలడం భారతీయ సంప్రదాయంలో చాలా కాలంగా ఉంది. అయితే దీనికి శాస్త్రీయ కారణాలూ ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. గింజలను నెమ్మదిగా నమలడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన సంయోగాలు లాలాజలంతో కలిసి శరీరంలోకి చేరి జీర్ణక్రియను వేగవంతం చేస్తాయని చెబుతున్నారు.జీర్ణ సమస్యలకు అనేక కారణాలు..అసలు భోజనం తర్వాత జీర్ణక్రియ ఎందుకు నెమ్మదిస్తుంది అనే విషయాన్ని పరిశీలిస్తే, అధిక కొవ్వు, రిఫైన్ కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు పేగులు ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. అలాగే ఒత్తిడి, శారీరక కదలికల లోపం, తక్కువ ఎంజైమ్ ఉత్పత్తి వంటి కారణాలు కూడా జీర్ణక్రియపై ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితుల్లో సోంపు, వాము, జీలకర్ర వంటి గింజలు సహజ డైజెస్టివ్ సపోర్ట్గా పనిచేస్తాయని చెబుతున్నారు. సోంపు గింజలు గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే అనేతోల్ అనే సంయోగం జీర్ణాశయ కండరాలను సడలించి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. అలాగే లాలాజల ఉత్పత్తిని పెంచి జీర్ణక్రియ ప్రారంభ దశను మెరుగుపరుస్తుంది. అయితే భోజనం చేసిన వెంటనే కాకుండా 5 నుంచి 10 నిమిషాల తర్వాత తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సూచిస్తున్నారు.అజీర్తి, అసిడిటీని తగ్గించే వాము..

వాము గింజలు ముఖ్యంగా అజీర్తి, అసిడిటీ, భారంగా అనిపించే వారికి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాములో ఉండే థైమాల్ అనే సంయోగం గ్యాస్ట్రిక్ ఎంజైమ్ల విడుదలను పెంచి ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఆయిల్ ఎక్కువగా ఉన్న భోజనం చేసిన తర్వాత వాము తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపు అసౌకర్యం తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. జీలకర్ర గింజలు జీర్ణక్రియ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి ప్యాంక్రియాస్ నుంచి జీర్ణ ఎంజైమ్ల విడుదలను ప్రేరేపించి పోషకాలు శరీరానికి సులభంగా అందేలా చేస్తాయి. అలాగే పేగుల్లో ఇన్ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించి మలబద్ధకం సమస్యను కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. జీలకర్రను స్వల్పంగా వేయించి తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీరు తీసుకోకూడదు..ఈ గింజలను సరైన విధంగా తీసుకోవడం కూడా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తం కలిపి సుమారు అర టీస్పూన్ పరిమాణం సరిపోతుందని సూచిస్తున్నారు. గింజలను మింగకుండా నెమ్మదిగా నమలాలని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల వాటిలోని సహజ రసాయనాలు విడుదలై శరీరానికి ఎక్కువ మేలు చేస్తాయి. అయితే ప్రతి ఒక్కరికీ ఈ అలవాటు సరిపోదని హెచ్చరిస్తున్నారు. +జు=ణ, తీవ్రమైన జీర్ణ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు లేదా కొన్ని ప్రత్యేక మందులు వాడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే ఈ గింజలను తీసుకోవాలి. అధిక మోతాదులో తీసుకుంటే లాభాలకంటే దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.ఆహార అలవాట్లు కూడా ముఖ్యమే..ప్రస్తుతం ఈ గింజలతో తయారైన డైజెస్టివ్ టాబ్లెట్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, సహజ గింజలను సరైన మోతాదులో తీసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు. దీర్ఘకాలికంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార అలవాట్లతో పాటు ఇలాంటి సహజ పద్ధతులను పాటించడం ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత సోంపు, వాము, జీలకర్ర గింజలను అర టీస్పూన్ పరిమాణంలో నమలడం ఒక సులభమైన అలవాటు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడటంతో పాటు గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఉదయం నిద్ర లేవగానే చాలా సేపటి వరకు నడుము బిగుతుగా ఉంటుందా.. అయితే కారణం ఇదే..

ఉదయం నిద్రలేవగానే నడుము బిగుసుకుపోయినట్టు అనిపించడం చాలామందికి సాధారణ సమస్యగా కనిపిస్తుంది. అయితే ఈ నొప్పి ప్రతిరోజూ కొనసాగుతూ గంటల పాటు తగ్గకపోతే, అది తీవ్రమైన వెన్నెముక సమస్యకు సంకేతం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధి ప్రారంభ లక్షణంగా దీన్ని పరిగణిస్తున్నారు. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం హోల్ బాడీ క్రయోథెరపీ అనే చికిత్సా విధానం ఈ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలిగించే అవకాశముందని వెల్లడైంది. అంకిలోజింగ్ స్పాండిలైటిస్ అనేది వెన్నెముక, కీళ్లను ప్రభావితం చేసే దీర్ఘకాలిక ఇన్ఫ్లమేటరీ వ్యాధి.వెంటనే వైద్యులను సంప్రదించాలి..ఈ సమస్య ఉన్నవారిలో ఉదయం సమయంలో నొప్పి, బిగుతు, కదలికల్లో ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తాయి. శరీరం విశ్రాంతిలో ఉన్నప్పుడు కండరాలు గట్టిపడటం వల్ల ఉదయాన్నే నొప్పి తీవ్రమవుతుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. నిపుణుల ప్రకారం కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఉదయం నడుము నొప్పి గంటకు పైగా కొనసాగడం, ప్రతిరోజూ పునరావృతం కావడం, విశ్రాంతి తీసుకున్నప్పుడు నొప్పి పెరగడం, కదలికలతో కొంత ఉపశమనం కలగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. కుటుంబంలో ఆర్థరైటిస్ చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. యూరోపియన్ మెడికల్ జర్నల్లో ప్రచురితమైన తాజా సమీక్షలో హోల్ బాడీ క్రయోథెరపీ వల్ల అంకిలోజింగ్ స్పాండిలైటిస్ రోగులకు ప్రయోజనం కలగవచ్చని వెల్లడైంది.క్రయోథెరపీతో మెరుగైన ఫలితాలు..మొత్తం 310 మంది రోగులపై నిర్వహించిన ఐదు అధ్యయనాల డేటాను విశ్లేషించగా, ఈ థెరపీ వల్ల నొప్పి, ఉదయపు బిగుతు తగ్గినట్లు గుర్తించారు. అలాగే శరీర కదలికలు మెరుగుపడటంతోపాటు రోగుల జీవన నాణ్యత కూడా కొంత మెరుగైనట్టు అధ్యయనంలో తేలింది. క్రయోథెరపీ అనేది శరీరాన్ని అత్యల్ప ఉష్ణోగ్రతలకు కొద్దిసేపు గురిచేసే చికిత్సా విధానం. సాధారణంగా మైనస్ ఉష్ణోగ్రతల్లో 80 సెకన్ల నుంచి మూడు నిమిషాల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దీని వల్ల శరీరంలోని ఇన్ఫ్లమేషన్ తగ్గి కండరాలు సడలుతాయి. అయితే ఇది పూర్తిస్థాయి చికిత్స కాదని, కేవలం సహాయక థెరపీగా మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేస్తున్నారు.అందరికీ పడకపోవచ్చు..అయితే ఈ థెరపీ అందరికీ అనుకూలం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గుండె సమస్యలు, అధిక రక్తపోటు లేదా బలహీన గుండె కండరాలు ఉన్నవారు వైద్యుల సలహా లేకుండా క్రయోథెరపీ చేయించుకోవద్దని సూచిస్తున్నారు. సరైన వైద్య పర్యవేక్షణలో మాత్రమే ఈ థెరపీ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉదయపు నడుము నొప్పిని చిన్న సమస్యగా తీసుకోవడం ప్రమాదకరమవొచ్చు. అంకిలోజింగ్ స్పాండిలైటిస్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా నియంత్రించే అవకాశం ఉంటుంది. క్రయోథెరపీ వంటి కొత్త చికిత్సా విధానాలు భవిష్యత్తులో రోగులకు మరింత ఉపశమనం అందించే అవకాశముందని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# ఇంటర్ అడ్మిషన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఈ ఏడాది యథావిధిగానే ప్రవేశాల ప్రక్రియ



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ అడ్మీషన్లను యథావిధిగా కొనసాగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాల విద్యలో ఇంటర్మీడి యట్?ను విలీనం చేసే అంశంపై అధికారు లతో సమీక్షనిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఇంటర్ ప్రవేశాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం కారణంగా విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్?ను రద్దు చేసి సీబీఎస్ఈలో మాదిరే 11, 12 తరగతులు నిర్వహించాలని ఫలితంగా డ్రాపౌవుట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష : సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అను సరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదని గతంలోనే సర్కారు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. దీంతో ఈ నెల 4వ తేదీన ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం షెడ్యూల్ విడుదల చేసిన బోర్డు మరుసటి రోజే షెడ్యూల్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణాల తో సీఎ రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. యథావిధిగా ఇంటర్ అడ్మీషన్ల ప్రక్రియ : ఇంటర్మీడియట్?ను పాఠ శాల విద్యలో విలీనం చేయటంలో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్నంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చచి తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ విద్యావ్యవస్థలో సరికొత్త ప్రయోగం.. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు సెమిస్టర్ విధానం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులకు సర్కార్ సిద్ధమవుతోంది. ప్రస్తుతమున్న వార్షిక విద్యా విధానం స్థానంలో.. ఉన్నత విద్య (యూజీ/పీజీ) తరహాలోనే పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా తెలంగాణ విద్యా విధానం కమిటీ సభ్యులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ప్రారంభించి పదో తరగతి, ఇంటర్మీడియట్ వరకు ఈ నూతన విధానాన్ని అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీనివల్ల విద్యార్థులు ఏడాది పొడవునా సిలబస్ మొత్తాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. సిలబస్‌ను రెండు భాగాలుగా విభజించి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక విధానంలో విద్యార్థులు పరీక్షలకు కొద్ది నెలల ముందు మాత్రమే పుస్తకాలు పట్టే ధోరణి కనిపిస్తోంది. అలాగే, మార్చి, ఏప్రిల్ నెలల్లో భారీ సిలబస్‌ను పునశ్చరణ చేయడం విద్యార్థులకు సవాలుగా మారుతోంది. సెమిస్టర్ కమిటీ భావిస్తోంది.

ఈ మార్పులతో పాటు, బట్టీ పద్ధతికి స్వస్తి పలికి అనుభవపూర్వక అభ్యసన విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. కేవలం థియరీ పాఠాలకే పరిమితం కాకుండా విద్యార్థులు తాము చదువుతున్న విషయాలను ప్రయోగాత్మకంగా అర్థం చేసుకునేలా ల్యాబ్‌లను ఆధునీకరించనున్నారు. ప్రతి విషయాన్ని జ్ఞాపకశక్తితో కాకుండా, అనుభవపూర్వకంగా నేర్చుకోవడం వల్ల అది వారి మెదడులో శాశ్వతంగా నిలిచిపోతుందని కమిటీ బలంగా నవంలోనే ఒక ఆదర్శవంతమైన నమూనాగా మారనుంది. టీచర్లు కూడా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను పూర్తి చేసేందుకు ఈ సెమిస్టర్ విధానం ఎంతో సహకరిస్తుందని కమిటీ సభ్యులు వెల్లడించారు.

# తెలంగాణలో పెరగనున్న భూముల విలువ..



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తుల మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఒక్కసారిగా బిజీ అయిపోయింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత భూముల విలువలను 20 శాతం నుండి 100 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నూతన ధరలు మే 26 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉండటంతో పాత ధరలకే తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సామాన్యుల నుంచి బిల్డర్ల వరకు అందరూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. ఈ భారీ రద్దీని క్రమబద్ధీకరించేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఈ నెల 12 నుంచి 15 వరకు ఎంపిక 6.30 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తాయి.

రద్దీ ఎక్కువగా ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో ఈ నిబంధనలు వర్తిస్తాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూడాలని, తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను పెంచాలని, సర్వర్లపై ఒత్తిడి పడకుండా సాంకేతిక జాగ్రత్తలు తీసుకోవాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదేశించారు. ఒకవేళ నిర్ణీత గడువు తర్వాత కూడా రద్దీ తగ్గకపోతే పనివేళలను మరింత పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఇదే విధమైన సమన్వయం ఉండాలని కోరారు.

# పుట్టినరోజు వేడుకల ఆర్భాటాలు వదిలి - అభాగ్యుల ఆకలి తీర్చేందుకు కదిలి



జన్మదిన వేడుకలు అంటే ఒకప్పుడు కేక్‌లు, పార్టీలు, విందు, వినోదాలు! కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. ఆర్భాటాలకు, విలాసాలకు వెచ్చించే ఖర్చును ఆకలితో ఉన్న వారి కడుపు నింపేందుకు ఉపయోగిస్తూ నగర యువత ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆలోచనల్లో మార్పు రావడమే ఇందుకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు.సేవలోనే అసలైన సంతోషం : ప్రస్తుత రోజుల్లో చాలా మంది యువత తమ పుట్టిన రోజున హోటళ్లు, పబ్బుల్లో, బార్లలో భారీగా ఖర్చు చేయడానికి ఇష్టపడటం లేదు. ఆ మొత్తంతో యాచకులకు, అనాథాశ్రమాల్లో వృద్ధులకు ఆహారం, పండ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు. 'ఒక్కపూట విలాసానికి రూ.వేలల్లో ఖర్చు పెట్టే కంటే, పది మంది అభాగ్యుల ఆకలి తీర్చడంలో వచ్చే తృప్తి వెలకట్టలేనిది' అని యువత అభిప్రాయం.సోషల్ మీడియాను ఉపయోగించుకుని : ఈ మంచి మార్పులో సోషల్ మీడియాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. నగరంలోని కొన్ని ఇన్‌స్టాగ్రామ్ పేజీలు ఈ సేవా కార్యక్రమాల దిశగా ప్రత్యేక చొరవ చూపుతున్నాయి. దాతలు కొంత మొత్తంలో నగదును అందజేస్తే, ఆ పుట్టిన రోజు జరుపుకొనే వ్యక్తి పేరు మీద స్వయంగా ఆహారాన్ని సిద్ధం చేసి అనాథ పిల్లలకు, వృద్ధులకు పంపిణీ చేస్తున్నాయి. ఆ పంపిణీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో పాటు దాతలకూ పంపిస్తున్నారు. దీంతో ఆయా వీడియోలు, ఫొటోలకు సామాజిక మాధ్యమంలో ప్రశంసల వర్షం కురుస్తోంది. వేల కొద్దీ లైకులు, కామెంట్లు వస్తుండటం కూడా ఈ ట్రెండ్‌ను ఎంచుకోవడానికి మరో కారణం అని చెప్పవచ్చుపెరుగుతున్న ఆదరణ : నగరంలో పలు ప్రాంతాల్లో ఈ తరహా ధోరణి ఇటీవల కాలంలో పెరుగుతోంది. శ్రీమంతులే కాకుండా మధ్య తరగతి యువత కూడా తమ శక్తి మేరకు అభాగ్యులకు సాయం చేసేందుకు ముందుకు రావడం విశేషం. ఈ క్రమంలోనే వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో భోజనం పెట్టించడం, రోడ్డు పక్కన ఉన్న అభాగ్యులకు పండ్లు, ఆహార పొట్లాలు, పాలు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు నగరంలో నిత్యం ఏదో చోట జరుగుతున్నాయి.''మేం ముగ్గురం ఫ్రెండ్స్ కలిసి రెండేళ్ల క్రితం ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీని రూపొందించి బర్త్? డే వేడుకలు, పెళ్లిరోజులు, ప్రత్యేక రోజుల్లో ఆహారం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాం. చాలామంది తమ అభిమాన హీరో పుట్టిన రోజు సందర్భంగానూ ఆహార పంపిణీ కోసం ఆర్డర్ చేస్తుంటారు. సంబంధిత వ్యక్తి ఫొటోతో ఫుడ్ బాక్సుని పేదలు, అభాగ్యులకు, రోడ్డు పక్కన ఉండే చిన్నారులకు పంచుతాం. 50 మందికి పంపిణీ చేసేందుకు రూ.3 వేలు ఖర్చవుతుంది. ఫుడ్ బాక్సుల సంఖ్య ఆధారంగా ఖర్చు ఉంటుంది'' – కీర్తన, సామాజిక సేవకురాలుఅభాగ్యులనూసి చలించిపోయి : ఇటీవల కాలంలో చాలా స్వచ్ఛంద సంస్థలు పేదలు, అభాగ్యులకు ఆహారాన్ని అందిస్తున్నారు. ప్రతి రోజూ టిఫిన్?, భోజనాన్ని అందిస్తూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాయి. రోడ్ల పక్కన మాసిన గడ్డం, ఖాళీ కడుపుతో రోజులు గడుపుతున్న ఎంతో మందిని అక్కన చేర్చుకుని సేవలు చేస్తూ తమ మంచి మనసు చాటుకుంటున్నాయి. మరికొంతమంది విందు భోజనాల్లో మిగిలిన ఆహారాన్ని సేకరించి, ఆకలితో ఉన్న వారికి పంపిణీ చేస్తున్నారు. ఇందుకోసం నగరంలో కొన్ని వాట్సాప్ గ్రూపులను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. మరికొందరు తమ పుట్టిన రోజు నాడు కొంతమంది పిల్లలకు వస్త్రాలు కొనుగోలు చేయడం లాంటివి చేస్తున్నారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన ప్రధాని మోదీ



**"హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. హెచ్ఐసీసీలో నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లారు.పవన్ కల్యాణ్‌కు పరామర్శ : ప్రధాని తొలుత పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పరామర్శించారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కల్యాణ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ఇంటికి మోదీ వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చంద్రబాబుతో గంటకు పైగా సమావేశం : అనంతరం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రధానికి చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబుతో మోదీ సమావేశం గంటకు పైగా కొనసాగింది.సింధు ఆస్పత్రిని ప్రారంభించిన ప్రధాని మోదీ : అంతకు ముందు గచ్చిబౌలిలోని సింధు ఆస్పత్రికి చేరు కున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్పత్రిని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం సింధు ఆస్పత్రిని, సింధు ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలను పరిశీలించారు. సింధు ఆస్పత్రి ప్రాంగణంలోని ఆలయంలో మోదీ పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నమని, అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినందనీయమని ట్వీట్ చేశారు."హైదరాబాద్‌లో సింధు హాస్పిటల్‌ను ప్రారంభించాను. నగరంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నం. అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినం దనీయం" – ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్వీట్

# నా పేరుతో నకిలీ ఖాతాలు తెరిచి అసత్యప్రచారం చేస్తున్నారు.. సైబర్‌క్రైమ్ పోలీసులకు రాజా సింగ్ ఫిర్యాదు



**హైదరాబాద్** తన పేరుతో సోషల్‌మీడియాలో జరుగుతున్న అసత్యప్రచారంపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. తన పేరును వాడుకుంటూ నకిలీ ఖాతాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారం పోస్టు చేస్తూ తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. దీనిపై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తనకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో ఎలాంటి ఖాతాలు లేవని రాజా సింగ్ స్పష్టం చశారు. తనకు కేవలం ఎక్స్(ట్విట్టర్)లో మాత్రమే అధికారిక ఖాతా ఉందని వెల్లడించారు. ఏఅస్త్రవతీ=ఖయిఖూఅఅస్త్రష్ట ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా మాత్రమే తాను అందుబాటులో ఉంటానని.. అందులో చేసే పోస్టులు, ప్రకటనలనే అధికారికంగా పరిగణించాలని సూచించారు. ఇతర సోషల్‌మీడియా వేదికల్లో తన పేరుతో ప్రచారంలో ఉన్న పోస్టులు, అందులోని సమాచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తన పేరుతో నకిలీ ఖాతాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సైబర్‌క్రైమ్ ఏసీపీని కోరినట్లు తెలిపారు. ఆ నకిలీ పేజీలను

# బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు.. ఆరోజు పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగిందో వివరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, మే10:** కంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై పోక్సో కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక విషయాలు వెల్లడించారు. తనను లైంగిక వేధింపులకు గురిచేశాడని స్వయంగా మైనర్ బాలిక వచ్చి పోలీసుల ముందు చెప్పిందని తెలిపారు. బాధితురాలు న్యాయం కోసం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఇంతకీ ఆమె ఏం పాపం చేసింది, ఆమె కుటుంబం చేసిన పాపమేంటని ప్రశ్నించారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. బాధితురాలి తల్లితో ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు మాట్లాడానని తెలిపారు. బిడ్డకు న్యాయం జరగాలని ఆ తల్లి పడ్డ వేదన బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో న్యాయం ఇంత ఘోరంగా ఉంటుందా అని వ్యాఖ్యానించారు. చట్టం ఉన్నవాళ్లకు చుట్టంలా ఉంటదా అని అనిపిస్తోందని మండిపడ్డారు. ఆ తల్లితో మాట్లాడుతుంటే.. ఆమె చెప్పిన విషయాలు బాధ కలిగించాయని వివరించారు.' మే 8వ తేదీ సాయంత్రం 7 గంటల సమయంలో ఆమె పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ కంప్లయింట్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఐదు గంటల సమయం వాళ్లు ఉన్నారని బెదిరించారు. పెద్దపెద్ద వాళ్ల పేర్లు రాయొద్దని సూచించారు. చివరకు ఆ తల్లి నా బిడ్డ, ఇవ్వలేదు. అప్పటికి కూడా ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ వారికి ఇవ్వలేదు. ఎఫ్ఐఆర్ కాపీ వచ్చిందో రాలేదో బాధితులకు తెలియదు. నేను ఆ తల్లితో మాట్లాడిన తర్వాతే ఎఫ్ఐఆర్ డీటెయిల్స్ తెలిశాయి.' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇది హోంమంత్రిగా ఉన్న రేవంత్ పాలనలో నాలుగు పాదాలపై నడుస్తున్న ధర్మమని మండిపడ్డారు.

' మోదీ గారూ.. మీరు ఈ దేశానికి ప్రధానమంత్రి.. బేఇప్పుడు మీ పక్కనే కూర్చున్నాడు. మీ వేదిక ముందు వేలాది మంది తెలంగాణ మహిళలు కూర్చున్నారు. ఇప్పటివరకు మీరు బండి సంజయ్‌ను ఎందుకు బర్తరఫ్ చేయలేదు.' అని ప్రశ్నించారు.

# తెలంగాణపై బీజేపీది సవతి తల్లి ప్రేమ: ప్రభుత్వ వీప్

**హైదరాబాద్, మే10:** తెలంగాణపై మొదటి నుంచి బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఈ 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు తీసుకువచ్చిన నిధులు ఎంతో బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాగానే ఏడు మండలాలను ఆంధ్రాకు కేటాయించారని విమర్శించారు. పాలమూరు– రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు.. కాని ఆ తర్వాత ఆ ఊసే లేదని బీజేపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంతో శరవేగంతో పనులు జరుగుతున్నాయని వివరించారు.మా పాలమూరు బిడ్డలు భారతదేశంలో లేరా? ఎందుకంత నిర్లక్ష్యం అని కేంద్రంలోని సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. గుజరాత్‌లో గిఫ్ట్ సిటీ ఏర్పాటు చేసి.. పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు కూడా రాయితీ ఇస్తే బాగుండేది.. కాని తీరని అన్యాయం చేశారంటూ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం లేకపోవడంతో సొంత నిధులతో చేపట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు.



ప్రధాని మోదీని చూడగానే తెలంగాణ బీజేపీ నాయకులు నోరుమెదపడం లేదని వ్యంగ్యంగా అన్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్లు, నిధులు అన్నింట్లో ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే.. తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఏపీకి నిధుల వరద పారుతోందని గుర్తు చేశారు. ఎంపీలను గెలిపించిన తెలంగాణను మాత్రం పట్టించుకోవడం లేదంటూ కేంద్రంలోని బీజేపీ నేతలపై నిప్పులు చెరిగారు.బీజేపీ ఎంపీల నోరు పెద్దదని.. ప్రతిపక్షాలను విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం నిధులు, ప్రాజెక్టులు తీసుకువద్దామన్న ఆలోచన చేయడం లేదంటూ బీజేపీ ఎంపీలకు చురకలంటించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు అనేక అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ఏటీఎం సెంటర్ అని, కేసీఆర్ కుటుంబం అవినీతిమయం అని ప్రధాని మోదీ అనేక సార్ల పేర్కొన్నారని తెలిపారు. దేశంలోనే అత్యధిక అవినీతి కలిగిన రాష్ట్రం తెలంగాణ అని మోదీ విమర్శించారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఈగ కూడా వాలనివ్వడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక్క కేసుపైన కూడా విచారణ జరపలేదని వివరించారు. వంద రోజుల్లో కేసీఆర్‌ను జైలులో వేస్తామని బీజేపీ నాయకులు అన్నారని గుర్తు చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ బలం ఫెవికాల్ కంటే ధృడమైనదని అభివర్ణించారు. గతంలో కేంద్రం తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబంపై ఐటీ, ఈడీ, సీబీఐలు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. విద్యలో అనేక దు..? అని సందేహం వ్యక్తం చేశారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి ఎడ్యునే జైలులో పెట్టాలన్న ఆలోచన బీజేపీకి లేదని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు రాష్ట్ర హితం కోసం ఆలోచడం లేదని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్లే ఆఫ్ రేసు నుంచి ఆ మూడు జట్లు అవుట్.. ఇక ఆడేది పరువు కోసమే..!



ప్రస్తుత సీజన్‌లో టాప్-4 స్థానాల కోసం ఏడు జట్లు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంటున్న కొద్దీ ప్రతి మ్యాచ్ సెమీఫైనల్‌ను తలపిస్తోంది. అయితే, అభిమానులను నిరాశపరుస్తూ మూడు ప్రధాన జట్లు ఈ పోటీ నుంచి పూర్తిగా తప్పుకున్నాయి. మిగిలిన మ్యాచ్‌లలో ఈ జట్లు కేవలం తమ ఆత్మగౌరవం కోసం, పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానం కోసం మాత్రమే తలపడనున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు ఆవిరి..అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమైంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలు మాత్రమే నమోదు చేసి, ఏడు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. గత ఐదు మ్యాచ్‌లలో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించడం ఆ జట్టు పతనానికి ప్రధాన కారణమైంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిచినా ఆ జట్టు గరిష్ఠంగా 14 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. ఇది ప్లే ఆఫ్ చేరడానికి ఏమాత్రం సరిపోదు.

ముంబై ఇండియన్స్‌కు తప్పని నిరాశ..

ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఈ ఏడాది కూడా అభిమానులను మెప్పించలేకపోయింది. 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది. గణితశాస్త్ర లెక్కల ప్రకారం ముంబైకి ఇంకా స్వల్ప అవకాశం ఉన్నట్లు అనిపించినా, ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడటం, వారి రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల ప్లే ఆఫ్ చేరడం అసాధ్యంగా కనిపిస్తోంది. ముంబై జట్టుకు ఇది వరుసగా మరో నిరాశాజనక సీజన్‌గా మిగిలిపోనుంది.

లక్నో నవాబుల నిష్క్రమణ..

లక్నో సూపర్ జెయింట్స్ కథ కూడా ముగిసిపోయింది. రిషబ్ పంత్ నాయకత్వంలో ఆడుతున్న ఈ జట్టు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలను మాత్రమే ఖాతాలో వేసుకుంది. వరుసగా రెండో ఏడాది కూడా లక్నో ప్లే ఆఫ్ చేరడంలో విఫలమవ్వడం గమనార్హం. జట్టులోని కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, నిలకడలేని ప్రదర్శన జట్టు కొంపముంచింది. అయితే, గత మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై విజయం సాధించి, టోర్నీని ఌగా ముగించేందుకు లక్నో ప్రయత్నిస్తోంది.

# ఐపీఎల్ హిస్టరీలోనే తొలిసారి ఇలా..

ఆ లిస్ట్‌లో హోరాహోరీ పోరు.. టాప్ లిస్ట్‌లో ఎవరున్నారంటే? ఈ ఏడాది బ్యాటింగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక పరుగులు చేసిన మొదటి ఐదుగురు బ్యాటర్లలో ముగ్గురు హైదరాబాద్ జట్టుకు చెందినవారే ఉండటం విశేషం. సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 494 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్‌ను తన వద్దే ఉంచుకున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ 475 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. అదే జట్టుకు చెందిన ఇషాన్ కిషన్ 409 పరుగులతో నాలుగో స్థానంలో ఉండటం గమనార్హం.

అవకాశం కోల్పోయిన కేఎల్ రాహుల్..

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున ఆడుతున్న స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకునే సువర్ణావకాశాన్ని తృటిలో చేజార్చుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అతను కేవలం 23 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీనివల్ల అతను 468 పరుగులతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. ఇక రాజస్థాన్ రాయల్స్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ 404 పరుగులతో ఐదో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు.పర్పుల్ క్యాప్ బౌలింగ్ విభాగంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన అనుభవాన్నంతా ఉపయోగిస్తూ 17




వికెట్లతో అగ్రస్థానంలో దూసుకుపోతున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ అన్షుల్ కాంబోజ్ కూడా 17 వికెట్లతో సమానంగా ఉన్నప్పటికీ, మెరుగైన ఎకానమీ రేటు కారణంగా భువనేశ్వర్ పర్పుల్ క్యాప్‌ను దక్కించుకున్నాడు. లక్నో జట్టుకు చెందిన ప్రిన్స్ యాదవ్, గుజరాత్ టైటాన్స్ బౌలర్ కగిసో రబడా చెరో 16 వికెట్లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఢిల్లీ, కోల్‌కతా మధ్య జరిగిన తాజా మ్యాచ్ తర్వాత బౌలింగ్ పట్టికలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. కోల్‌కతా ఫాస్ట్ బౌలర్ కార్తీక్ త్యాగి రెండు వికెట్లు పడగొట్టి మొదటి పది మంది జాబితాలోకి ప్రవేశించాడు. ప్రస్తుతం అతను 13 వికెట్లతో ఏడో స్థానంలో ఉన్నాడు. లీగ్ దశ ముగిసే సమయానికి ఈ జాబితాలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# సెంచరీతో దుమ్మురేపిన మహమ్మద్ సిరాజ్

నికోలస్ పూరన్ గొడవకు అసలు కారణం ఇదా.. బాంబ్ పేల్చిన కృణాల్ పాండ్యా

లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బెంగళూరు ఆటగాడు కృణాల్ పాండ్యా బౌలింగ్ చేస్తున్నప్పుడు లక్నో బ్యాటర్ నికోలస్ పూరన్ క్రీజులోకి వచ్చారు. కృణాల్ వేసిన ఒక బౌన్సర్ పూరన్‌ను ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత సింగిల్ తీసి అవతలి ఎండ్‌కు వెళ్ళిన పూరన్, కృణాల్‌తో ఏదో మాట్లాడుతున్నట్లు కనిపించింది. ఇది చూసిన అభిమానులు వీరిద్దరి మధ్య ఏదో గొడవ జరుగుతోందని భావించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా పూరన్ కృణాల్ కాలర్ పట్టుకున్న వీడియో వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది.కాలర్ పట్టుకోవడం వెనుక ఉన్న రహస్యం..వైరల్ అయిన వీడియోలో పూరన్ కృణాల్ వైపు కోపంగా చూస్తూ ఆయన కాలర్ పట్టుకున్నట్లు కనిపించింది. ఆ సమయంలో లక్నో కోచ్ జస్టిన్ లాంగర్ కూడా అక్కడే ఉండటంతో ఏదో సీరియస్ గొడవ అని అందరూ అనుకున్నారు. కానీ, కొద్దిసేపటికే వారిద్దరూ నవ్వుతూ కౌగిలించుకోవడంతో అసలు విషయం వేరే ఉందని అర్థమైంది. మ్యాచ్ అనంతరం సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లపై కృణాల్ పాండ్యా స్పందిస్తూ ఒక పోస్ట్ పెట్టారు.కృణాల్ పాండ్యా వివరణ..తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పూరన్‌తో ఉన్న ఫొటోను



పంచుకుంటూ కృణాల్ ఇలా రాశారు, "మా మధ్య ఎటువంటి గొడవలు లేవు, కేవలం ప్రేమ మాత్రమే ఉంది. నా సోదరుడు నికోలస్ పూరన్ 100 ఐపీఎల్ మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నిన్ను చూస్తే గర్వంగా ఉంది తమ్ముడు. అన్నట్లు నా బౌన్సర్ ఎలా ఉంది?" అని సరదాగా పేర్కొన్నారు. దీనికి పూరన్ కూడా స్పందిస్తూ, "నువ్వు నా ప్రాణ స్నేహితుడివి, మన మధ్య ఉన్నది కేవలం ప్రేమ మాత్రమే" అని బదులిచ్చారు.

పాత స్నేహమే అసలు కారణం..

నిజానికి కృణాల్ పాండ్యా గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో సభ్యుడిగా ఉండేవారు. ఆ సమయంలో పూరన్ మరియు కృణాల్ కలిసి డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకున్నారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఇప్పుడు కృణాల్ బెంగళూరు తరపున ఆడుతున్నా, వారి స్నేహం మాత్రం అలాగే ఉంది. మ్యాచ్ ముగిసిన తర్వాత వారు కేవలం సరదాగా ఆటపట్టించుకున్నారే తప్ప అది గొడవ కాదని స్పష్టమైంది. ఈ మ్యాచ్‌లో లక్నో 9 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది.

# సంక్షోభంలో సాఫ్ట్‌వేర్.. ప్రమాదంలో మైక్రోసాఫ్ట్, మెటాకు చెందిన 23,000 మంది ఉద్యోగులు!

టెక్ ప్రపంచంలో అగ్రగామి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్ తీసుకున్న తాజా నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) రంగంలో పట్టు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్యోగుల కొంపముంచుతోంది. ఈ క్రమంలోనే భారీ పెట్టుబడులు, పెరిగిన వ్యయాలు ఈ సంస్థలను కఠిన నిర్ణయాల దిశగా నడిపించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ రెండు దిగ్గజ సంస్థలు సుమారు 23,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపే ప్రణాళికలను రూపొందించాయి.సోషల్ మీడియా దిగ్గజం మెటా తన అంతర్గత మెమోలో ఈ ప్రకటన చేసింది. సంస్థలోని మొత్తం సిబ్బందిలో 10 శాతం అంటే సుమారు 8,000 మందిని తొలగించనున్నట్లు పేర్కొంది. మే 20 నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియతో పాటు, సంస్థలోని 6,000 ఖాళీలను కూడా భర్తీ చేయకూడదని నిర్ణయించుకుంది. కంపెనీని మరింత సమర్థవంతంగా, చురుకుగా మార్చే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. మరోవైపు, మైక్రోసాఫ్ట్ తన అమెరికా ఉద్యోగుల కోసం భారీ స్వచ్ఛంద పదవీ విరమణపథకాన్ని ప్రకటించింది. అమెరికాలోని 1.25 లక్షల మంది ఉద్యోగులలో దాదాపు 7 శాతం మంది, అంటే 8,750 మంది ఈ ఆఫర్‌కు అర్హులుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద బైఅవుట్ కార్యక్రమంగా నిలవనుంది.




ప్రస్తుతం టెక్ రంగం మొత్తం ఏఐ మంత్రం జపిస్తోంది. మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణంతో పాటు జపాన్, ఆస్ట్రేలియాల్లో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడుతోంది. మెటా సైతం ఏఐ భాగస్వామ్యాల కోసం రికార్డు స్థాయి వ్యయం చేస్తోంది. ఏఐ ద్వారా పెట్టుబడుల భారం తగ్గించుకోవాలని దిగ్గజ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కృత్రిమ మేధ కోసం చేస్తున్న భారీ ఖర్చులను సమతుల్యం చేయడం కోసం సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాగే తక్కువ మానవ వనరులతో సాంకేతికత ద్వారా ఎక్కువ ఫలితాలను సాధించాలని సాఫ్ట్‌వేర్ సంస్థలు భావిస్తున్నాయి. మారుతున్న మార్కెట్ పునర్నిర్మించాలనుకుంటున్నాయి. టెక్ రంగ మనుషుల కంటే మెషీన్ లెర్నింగ్, ఏఐ మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, రాబోయే రోజుల్లో టెక్ రంగంలో మరిన్ని ఉద్యోగ కోతలు తప్పవనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్, రివార్డులపై ట్యాక్స్ ఉంటుందా..?

ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి సిబిల్ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా




పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ సిబిల్ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!

భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆర్బీఐ తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి-డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది.మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్బీఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు




పరిమితం చేస్తూ ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్బీఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.



## డైరెక్టర్ మెహర్ రమేష్‌కు ఇంత పెద్ద కూతురుందా? గ్రాండ్‌గా మోహన ఎంగేజ్మెంట్.

టాలీవుడ్ డైరెక్టర్ మెహర్ రమేష్ ఇంట్లో త్వరలో పెళ్లి భాజాలు మోగనున్నాయి. ఆయన ఒక్కగానొక్క కూతురు మోహన త్వరలోనే పెళ్లి పీటలెక్కనుంది. అనిరుధ్ అనే అబ్బాయితో కలిసి కొత్త జీవితం ప్రారంభించనుంది. ఈ నెల 26న వీరి నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. అయితే 12 రోజుల తర్వాత ఈ ఎంగేజ్ మెంట్ కి సంబందించిన స్పెషల్ గ్లింప్స్ వీడియోను నెట్టింట్లో పోస్ట్ చేశాడు మెహర్.అలా పోస్ట్ చేశాడో లేదో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. మోహన్ ఎంగేజ్మెంట్ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి-సురేఖ, శ్రీకాంత్, సునీల్, నమ్రత-సితార, కేటీఆర్, వెంకటేశ్, వివి వినాయక్ తదితరులు హాజరై కాబోయే వధూవరులని దీవించారు. కాగా ఈ ఏడాది చివరలోనే మోహన-అనిరుధ్ వివాహ బంధం ఘనంగా జరగనుందని తెలుస్తుంది.మెగాస్టార్ చిరంజీవికి దగ్గర బంధువైన మెహర్ రమేశ్.. పూరీ జగన్నాథ్ దగ్గర మొదట దర్శకత్వ శాఖలో పనిచేశాడు. అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన 2002లో రిలీజైన 'బాబీ' సినిమాలో నటించారు కూడా. టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.ఆ తర్వాత ఎన్టీఆర్ 'ఆంధ్రావాలా'ని కన్నడలో పునీత్ రాజ్‌కుమార్‌తో 'వీర కన్నడిగ' అని తీసి దర్శకుడిగా పరిచమయ్యారు. ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే మహేశ్ 'ఒక్కడు'ని 'అజయ్' పేరుతో కన్నడలో రీమేక్ చేసి మరో సూపర్ హిట్ కొట్టారు.ఇక ఎన్టీఆర్ 'కంత్రి'తో తెటాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాంటాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఆయన కూతురు మోహన త్వరలో పెళ్లిపీటలెక్కనుంది. తాజాగా ఆమె నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.డ్ గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించారు.లుగులోకి మెహర్ రమేశ్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ సినిమా పెద్దగా ఆడనప్పటికీ ఎన్టీఆర్ అభిమానులకు మాత్రం బాగా నచ్చింది. దీని తర్వాత ప్రభాస్ తో తీసిన బిల్లా మెహర్ కు మంచి పేరు తీసుకొచ్చింది. అయితే ఆ తర్వాత మెహర్ తెరకెక్కించిన ఎన్టీఆర్ శక్తి, వెంకటేష్ షాడో, చిరంజీవి భోళా శంకర్ సినిమాలు ఒకదానికి మించి ఒకటి ఫ్లాప్ అయ్యాయి. ముఖ్యంగా చిరంజీవి ఎంతో నమ్మకంతో భోళా శంకర్ సినిమా ఛాన్స్ ఇచ్చాడు మెహర్ కు. కానీ ఈ సినిమా భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఇచ్చిన దీంతో మెహర్ ప్రస్తుతం సినిమాలేవీ చేయడం లేదు.

## విజయ్ దేవరకొండ గుండెలపై కాలు పెట్టిన హీరోయిన్..

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్, 'రౌడీ' విజయ్ దేవరకొండ పుట్టినరోజు (మే 9) వేడుకలు సోషల్ మీడియాలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన నటిస్తున్న తదుపరి చిత్రాల నుంచి వరుస అప్‌డేట్స్ వస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాయి. ఇందులో భాగంగా, విజయ్ దేవరకొండ హీరోగా రవి కిరణ్ కోలా దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ నుంచి 'రౌడీ జనార్ధన' స్పెషల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర పేరు 'రౌడీ




జనార్ధన' అని చిత్ర బృందం ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ లుక్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంది. గడ్డం పెంచి, మెడలో చైన్ తో, ఒక చేతిలో తుపాకి పట్టుకుని ఉన్న విజయ్ మేకోవర్ చూస్తుంటే, ఈ సినిమా పక్కా గ్రామీణ నేపథ్యం కలిగిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని అర్థమవుతోంది."అనుకున్నది సాధించే వరకు నిద్రపోని రౌడీ జనార్ధన" అనే క్యాప్షన్ ఈ పాత్రను తెలియజేస్తోంది. రాజా వారు రాణి గారు' ఫేమ్ రవి కిరణ్ కోలా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్వీసీ) బ్యానర్‌పై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది 14వ చిత్రం (ఎస్వీసీ14). ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. గ్రామీణ రాజకీయాలు లేదా పీరియడ్ డ్రామా నేపథ్యంలో ఈఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని అర్థమవుతోంది."అనుకున్నది సాధించే వరకు నిద్రపోని రౌడీ జనార్ధన" అనే క్యాప్షన్ ఈ పాత్రను తెలియజేస్తోంది. కథ సాగవచ్చని తెలుస్తోంది. ఇందులో కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తుంది.విజయ్ దేవరకొండ పుట్టినరోజు కావడంతో 'రౌడీ జనార్ధన' పోస్టర్ ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. 'ఖుషి', 'ఫ్యామిలీ స్టార్' వంటి సినిమాల తర్వాత విజయ్ మళ్లీ కంప్లీట్ మాస్ అండ్ యాక్షన్ రోల్ చేస్తుండటంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. కేవలం ఈ సినిమానే కాకుండా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో చేస్తున్న ఎస్వీసీ12 నుంచి కూడా అప్‌డేట్స్ రావడంతో సోషల్ మీడియా అంతా రౌడీ నామస్మరణతో మారుమోగిపోతోంది.



## విజయ్‌లో నాకు నచ్చని లక్షణం అదే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ అనూహ్యం విజయం సాధించారు. ఆయన నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 సీట్లు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ చారిత్రాత్మక విజయం నేపథ్యంలో, విజయ్ వ్యక్తిత్వం గురించి నటి త్రిష గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. విజయ్, త్రిష 'గిల్లి', 'కురువి', 'లియో' వంటి కొన్ని చిత్రాలలో కలిసి నటించారు. చాలా సంవత్సరాల క్రితం ఒక ఇంటర్వ్యూలో, విజయ్‌లో తనకు నచ్చని ఒక విషయం గురించి త్రిష బహిరంగంగా మాట్లాడింది. ఇప్పుడు అదే విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. 'విజయ్ షూటింగ్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు. షూటింగ్ లేకపోయినప్పుడు కూడా సెట్లో విజయ్ అందరితో మాట్లాడకుండా ఓ మూల కూర్చొని గంటలతరబడి గోడ వైపు చూస్తూ ఉంటాడు. నాకు ఆ మౌనం నచ్చదు.. మొదట్లో అతని నిశ్శబ్దం నాకు భరించరానిదిగా అనిపించింది. దానివల్ల అతనిపై నాకు తప్పుడు అభిప్రాయం ఏర్పడింది. కానీ ఆ తర్వాతే అసలు విషయం తెలుసుకున్నా. కానీ విజయ్ ఒక సైలెంట్ కిల్లర్. 'అతను ఏమీ మాట్లాడకుండానే తన ప్రజెన్స్ తో అందరినీ ఆకర్షించగలడు. విజయ్ నోరు తెరచి ఏమీ చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆయన్ని అందరూ ఇష్టపడతారు. నిజం చెప్పాలంటే 'గిల్లి' సినిమా సమయంలో మా ఇద్దరి మధ్య అంత మంచి అనుబంధం వ్యక్తి విజయ్. అతడితో ఉంటే నాకు చాలా 'సేఫ్టీగా అనిపిస్తుంది' అని త్రిష చెప్పుకొచ్చింది.ఇవి ఓల్డ్ కామెంట్స్ అయినా విజయ్- త్రిషల రిలేషన్ షిప్ రూమర్ల నేపథ్యంలో మళ్లీ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా త్రిష చెప్పినట్లుగానే ఇప్పుడు విజయ్ రాజకీయ రంగంలో ఒక 'నిశ్శబ్ద' విప్లవాన్ని సృష్టించారు. 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో 108 సీట్లు గెలుచుకుని ఆయన అద్భుతం చేశారు. అయితే, ఆయనకు ఇంకా మెజారిటీ మార్కు (118) రాకపోవడంతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఆలస్యమవుతోంది. అయితే ఇప్పుడీ సమస్య కూడా ఓ కొలిక్కి వచ్చినట్లు

## క్రేజీ హీరోయిన్ సీక్రెట్ లవ్ స్టోరీ.. అతను ఎవరో కాదు..

మనం టీవీ చూస్తున్నప్పుడో లేదా ఫోన్ స్క్రోల్ చేస్తున్నప్పుడో ఏదో ఒక రూమర్ మన కంట పడుతూనే ఉంటుంది. అందులోనూ సినీ తారల పెళ్లి, ప్రేమ విషయాలైతే ఇట్టే వైరల్ అయిపోతాయి. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్న పూజా హెగ్డే, ఇప్పుడు మళ్ళీ వార్తల్లో నిలిచింది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, ప్రస్తుతం కాస్త గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గ్యాప్‌ని ఆమె వృధా చేయడం లేదు, తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేయడానికి కేటాయిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, పూజా హెగ్డే బాలీవుడ్ నటుడు రోహన్ మెహ్రాతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది.ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, ప్రస్తుతం కాస్త గ్యాప్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గ్యాప్‌ని ఆమె వృధా చేయడం లేదు, తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేయడానికి కేటాయిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, పూజా హెగ్డే బాలీవుడ్ నటుడు రోహన్ మెహ్రాతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది.

రోహన్ మెహ్రా ఎవరో కాదు, ఒకప్పటి లెజెండరీ నటుడు వినోద్ మెహ్రా కుమారుడు. వీళ్లిద్దరూ కలిసి రీసెంట్‌గా చాలా ఈవెంట్లలో జంటగా కనిపించారు. మొదట్లో ఇది కేవలం స్నేహం అనుకున్నారంతా, కానీ ఇప్పుడు సీన్ మారింది. తాజాగా పూజా ్పటి లెజెండరీ నటుడు వినోద్ మెహ్రా కుమారుడు. వీళ్లిద్దరూ కలిసి రీసెంట్‌గా చాలా ఈవెంట్లలో జంటగా కనిపించారు. మొదట్లో ఇది కేవలం స్నేహం అనుకున్నారంతా, కానీ ఇప్పుడు సీన్ మారింది. తాజాగా పూజా ఒక ఆధ్యాత్మిక యసాధారణంగా పూజా తన వ్యక్తిగత విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచుతుంది. గతంలో కూడా కొందరు హీరోలతో ఆమె పేరు ముడిపెట్టినా, ఆమె ఎప్పుడూ స్పందించలేదు. కానీ ఇప్పుడు రోహన్‌తో ఆమె క్లోజ్‌గా ఉంటున్న తీరు చూస్తుంటే, ఇది కేవలం పుకారు మాత్రమే కాదు అనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా సినిమాలు లేకపోవడం కూడా ఈ డేటింగ్ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

సాధారణంగా పూజా తన వ్యక్తిగత విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచుతుంది. గతంలో కూడా కొందరు హీరోలతో ఆమె పేరు ముడిపెట్టినా, ఆమె ఎప్పుడూ స్పందించలేదు. కానీ ఇప్పుడు రోహన్‌తో ఆమె క్లోజ్‌గా ఉంటున్న తీరు చూస్తుంటే, ఇది కేవలం పుకారు మాత్రమే కాదు అనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా సినిమాలు లేకపోవడం కూడా ఈ డేటింగ్ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది.

పూజా హెగ్డే



## దడపుట్టించే సైకో క్రైమ్ థ్రిల్లర్ ఇది.. చూడటం మొదలు పెడితే కళ్ళు తిప్పరంతే

:




ప్రస్తుతం ఓటీటీలో సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ సినిమాలదే హవా. భాషతో సంబంధం లేకుండా ఈ జానర్ సినిమాలు, సిరీస్ లను చూసేస్తున్నారు ఆడియెన్స్. ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగానే ఓటీటీ సంస్థలు కూడా ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు, వెబ్ సిరీస్ లను ఆయా భాషల్లోకి అనువాదం చేసి మరీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నాయి. అలా కొన్ని రోజుల క్రితం ఓటీటీలోకి వచ్చిన ఓ వెబ్ సిరీస్ టాప్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. సాధారణంగా ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ల మూవీస్, వెబ్ సిరీస్ లలో కిల్లర్ లేదా క్రిమినల్ ఎవరన్నది చివరి దాకా రివీల్ చేయరు. కానీ ఈ సిరీస్ లో మాత్రం రెండో ఎపిసోడ్ లోనే సీరియల్ కిల్లర్ ను రివీల్ చేస్తారు. అతను హత్యలు ఎలా చేస్తున్నాడో చూపిస్తారు. అయినా ఈ సిరీస్ ఆసక్తిని కోల్పోదు. ఈ సిరీస్ కథ మొత్తం ఓ సీరియల్ కిల్లర్ కేసు చుట్టూనే తిరుగుతుంది. అతి చిన్న వయస్సులో ముంబై నగరానికి డీసిపి అయిన రీటా ఫెరారియా ఈ కేసును ఒక ఛాలెంజింగ్ గా తీసుకుంటుంది. ఉన్నట్లుండి నగరంలో వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. ఆ హత్యలు కూడా ఒకే పంథాలో జరుగుతుంటాయి. ఓ సీరియల్ కిల్లర్ పోలీసులకు ఒక చిన్న క్లూ కూడా వదలకుండా చాలా పకడ్బందీగా ఈ మర్డర్లు చేస్తుంటాడు.


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com